19 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు

మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.

-ఎడిటర్

నిష్పక్షపాతమైన వార్తల నిజరూపం
నేటిధాత్రి®
CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 12-03-2024 సంపుటి : 19 సంచిక : 292 పేజీలు : 8 రూ॥ 6.00



నాడు ఉద్యమ ద్రోహులు
నేడు ఈటెలపై మాటలు

చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
(మార్క్ విశ్లేషణ)
8297779999, 9908658888

వేలేత్తి చూపడానికి బడుగులే దొరికారా!

- తెలంగాణను కదిలించింది ఈటెల!
- ఉద్యమం కోసం ఆస్థులు కోల్పోయింది ఈటెల.

ఉద్యమ కారులను కడుపులో పెట్టుకున్నది ఈటెల.

- బడుగుల నేత ఈటెల.
- విద్యార్థులకు అండగా నిలిచింది ఈటెల.

ఆరోగ్య శాఖ మంత్రిగా ప్రాణాలను లెక్క చేయకుండా ప్రజలను కాపాడింది ఈటెల.

- భవిష్యత్తు తెలంగాణకు సాక్ష్యాలు.
- తెలంగాణ అంటేనే ఈటెల గుండెకాయ.

ఉద్యమ వాసన లేని వాళ్లు ఈటెలను ప్రశ్నించడమా!

బీజేపీని ప్రశ్నించలేక, ఈటెలను టార్గెట్ చేస్తున్నారు.

ఈటెలవి త్యాగాల పునాదులు. రేవంత్ వి రాజకీయ భవంతులు.

- దమ్ముంటే బీజేపీని తూర్పారపట్టండి!
- ధైర్యం వుంటే బీజేపీని ప్రశ్నించండి.

బడుగుల రాజకీయాలను చిదిమేయాలనుకుంటున్నారా!

హైదరాబాద్, నేటిధాత్రి:
అధికారంలో వున్నవారికి ఓపిక ఎంతో అవసరం. మాట పొదుపు ఎంతో మేలు. అందుకే మనం ఏం మాట్లాడుతున్నాం? ఎవరి గురించి మాట్లాడుతున్నాం? ఎంత మాట్లాడుతున్నాం? ఎందుకు మాట్లాడుతున్నాం? సందర్భమేమిటి? అవతలి వ్యక్తికి వున్న పేరేమిటి? అన్నది బాగా గుర్తెరిగి మాట్లాడాలి. అందులోనూ ముఖ్యమంత్రి పదవిలో వున్నవారు ఎంత పొదుపైన, ఇంపైన మాటలు మాట్లాడితే ప్రజలు అంత స్వాగతిస్తారు. కోపం వుంది కదా? అని రాజకీయ ప్రత్యర్థులపై మాటల దాడిలో బూతులు మంచివి కాదు. వారిని ఎదుర్కొవడంలో అడ్డదిడ్డమైన మాటలు అసలే మంచివి కాదు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరింత ఫ్రస్టేషన్లో మాట్లాడుతున్నట్లున్నారు. ఆయన మాటలు కాంగ్రెస్ నేతలకు కూడా నచ్చడం లేదంటున్నారు. అటు కేసిఆర్‌ను, ఇటు కేటిఆర్‌ను, హరీష్‌రావును, చివరకు మహిళ అని కూడా చూడకుండా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఎవరూ ఊహించని వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇది నిజంగా ఆయన రాజకీయ భవిష్యత్తుకు కూడా మంచిది కాదు. ఏదైనా వుంటే సైద్ధాంతికంగా మాట్లాడితే బాగుంటుంది. మైకు పట్టుకుంటే రేవంత్‌రెడ్డి ఏం మాట్లాతున్నాడో అర్థం కాకుండా పోతోందని అంటున్నారు. మొన్నామధ్య ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగా సంప్రదాయాలను పాటించారు. అభివృద్ధి పనులకు హాజరయ్యారు. ఇంత వరకు బాగానే

మిగతా 8 లో

19 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.

-ఎడిటర్

నిష్పాక్షికమైన వార్తల నిజరూపం

నేటిధాత్రి®

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 12-03-2024 సంపుటి : 19 సంచిక : 292 పేజీలు : 8 రూ॥ 6.00

క్వారీలోక జనసంచారం లేని కీకారణ్యం

మాయా ప్రపంచపు మైనింగ్ రాజ్యం

గ్రానైట్ పేర వ్యాపారుల భోజ్యం.

పీవోటి చట్టం తుంగలో తొక్కారు.

- రాజ్యమేలుతున్న మాఫియా.

చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

- గ్రానైట్ తవ్వకంలో అడ్డూ అదుపులేని ఉల్లంఘనలు.
- అమాయక పేద రైతును ముంచుతున్నారు.
- తవ్వకాల పుణ్యమా! అని ఎలగందుల చెరువే ఆగం.
- కొన్ని శతాబ్దాలుగా మంచినీరందించే చెరువు ఆనవాలే మాయం.
- పర్యావరణ కాలుష్యం... దుమ్ముతో చెరువు పూడిన వైనం.

గ్రానైట్ అక్రమాల దునియా.

హైదరాబాద్,నేటిధాత్రి:
మాయా ప్రపంచపు మైనింగ్ రాజ్యం. అవును మైనింగ్ వ్యాపారం అనేది ఒక మాయా లోకమే..అందులోనూ గ్రానైట్ తవ్వకాల ప్రపంచం యమలోకమే.. ఆ క్వారీల పుణ్యమా? కూలికోసం, ఆకలి కోసం, కుటుంబం కోసం, పని కోసం నాలుగు మెతుకుల కోసం ప్రాణాలను కూడా ఫణంగా పెట్టి పనిచేసేవారు కొందరైతే, క్వారీల పక్కన వున్న స్థలాలు తెలిసీ, తెలియక వ్యాపారుల చేతిలో పెట్టి జీవితాలు ఆగం చేసుకొనేవారు కొంత మంది. ఒక్కసారి భూములను చుట్టపక్కల రైతులు వారి చేతుల్లో పెట్టారంటే ఇక అంతే సంగతులు. అయినా మళ్లీ, మళ్లీ రైతులు

మిగతా 4లో

[redacted]

రాధే "శ్యాం"లా సుద్దపూస సూక్తులు!

- మంత్రులే మా వెనకున్నారు!
- ఎవరెన్ని రాసుకున్నా ఏం చేయలేరు.
- అందరికీ మూటలిస్తాం.
- మా గుప్పిట్లో పెట్టుకుంటాం.
- ఎదురుతిరిగితే సీట్లో లేకుండా చేస్తాం.
- ఇక్కడ పోస్టింగుల కోసం ఎగబడతారు.
- మాకు వ్యతిరేకంగా ఎవరూ పని చేయరు.
- అన్నట్లుగానే పోలీసు స్టేషనులో బాధితులు...
- రోజూ పడిగాపులు పడుతూ ఇబ్బందులు.
- పిలిచి మరీ కూర్చో బెట్టుకుంటున్న పోలీసులు.
- న్యాయం కోసం బాధితుల ఆందోళనలు.

త్వరలో మీ "నేటిధాత్రి"లో

ఆ అధికారి ధైర్య వంతుడు

- రాష్ట్రానికి పునరుజ్జీవం.
- అధికారుల్లో నిజాయితీకి నిలువెత్తు రూపం!
- మైనింగ్ మీద ఆ అధికారి ఉక్కుపాదం.
- ఏ అధికారులు సహకరించకపోయినా క్వారీల సందర్శన.
- అందరూ అలాంటి అధికారులుంటే వ్యవస్థకు జీవం.
- అక్రమార్కుల పాలిట సింహస్వప్నం.

హైదరాబాద్,నేటిధాత్రి:
అధికారుల్లో కొంత మంది అధికారులు వేరయా! వారెంతో గొప్పవారయా.. అని చెప్పుకోవాల్సివస్తే ఓ తహసిల్దార్ గురించి చెప్పుకోవాలి. ఎందుకంటే ఇటీవల వడ్లగింజలో బియ్యపు గింజలాగా ప్రత్యేకంగా, గొప్పగా చెప్పుకునే అధికారులు చాల తక్కువగా వున్నారు. ఒక రకంగా చూస్తే భూతద్దం పెట్టి వెతికినా అక్కడొకరు, అక్కడొకరు మాత్రమే కనిపిస్తుంటారు. నిజం చెప్పాలంటే అలాంటి అధికారులు

మిగతా 6వ పేజీ లో

నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి
CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

19 ANNIVERSARY YEAR

19 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు

మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.

-ఎడిటర్

ఇచ్చిన హామీలు అన్నింటిని అమలు చేస్తాం



మంత్రి పొంగులేటి

హైదరాబాద్, నేటిధాత్రి:
మేము నాయకులం కాదు సేవకులమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో సీఎం రేవంత్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ ప్రజా దీవెన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారంటీలు అమలు చేసిందని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యాన్ని కాంక్షిస్తూ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని పేర్కొన్నారు. గతంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఇచ్చిన గ్యారంటీలను తప్పకుండా నెరవేర్చుతామని తెలిపారు.

మంగళవారం 12-03-2024 సంపుటి : 19 సంచిక : 292 పేజీలు : 8 రూ।। 6.00

భద్రాద్రి వేదికగా

ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇల్లు

ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం

- తెలంగాణవ్యాప్తంగా రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం
- పేదల ఆత్మగౌరవ ప్రతీకలు ఇందిరమ్మ ఇళ్లు...
- డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఉన్న ఊళ్లో కేసీఆర్, పీఎం ఆవాస్ యోజన ఇళ్లు ఉన్న ఊళ్లో బీజేపీ ఓట్లు అడగాలి..
- ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాల్లో మేం ఓట్లు అడుగుతాం...
- ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

భద్రాచలం, నేటిధాత్రి:

తెలంగాణ వ్యాప్తంగా రూ.22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, పేదలు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో పూజలు అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ గ్రౌండ్‌లో ఇందిరమ్మ ఇళు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భద్రాచలంలో భద్రాద్రి రాముని సాక్షిగా, ఆయన ఆశీర్వాదం తీసుకొని ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల చిరకాల కోరిక, ప్రతి దళిత, గిరిజన, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇళ్లు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. పేదవాళ్లు గ్రామాల్లో ఆత్మగౌరవంతో బతకాలి, పది మందిలో తలెత్తుకొని నిలబడాలంటే ప్రతి పేదవానికి ఇల్లు ఉండాలని ఆలోచించి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిన తర్వాత భద్రాచలంలో ఆడబిడ్డల ఆశీర్వాదంతో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్లేనని, ఇంటి పెత్తనం తమ చేతిలో ఉంటే దానిని చక్కదిద్దే బాధ్యత ఆడ బిడ్డ తీసుకుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఆడ బిడ్డల పేరుపై మంజూరు చేస్తామని, ఇంటి పట్టా ఆడ బిడ్డల పేరుపై ఉంటుందని, అలా ఉన్నప్పుడే ఆ ఇంట్లో పిల్లలు చదువుకుంటారని, ఆ కుటుంబం సమాజంలో గౌరవంగా బతకగలదని తమ ప్రభుత్వం నమ్మిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లలోనే నేటికీ పేదలు ఉంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాడు రెండేళ్ల పిల్లవాడు ఇప్పుడు పాతికేళ్ల వాడు అయ్యాడని, ఆయనకు పెళ్లి అయి పిల్లలు అయ్యే పరిస్థితి వచ్చిందని, వారికి సొంత ఇల్లు, వారు ఆత్మగౌరవంతో బతకాలనే ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని సీఎం చెప్పారు.

వారు ఇళ్లు ఇచ్చిన గ్రామాల్లోనే కేసీఆర్, మోదీ ఓటు అడగాలి..

2014 ఎన్నికలకు ముందు డబ్బా ఇల్లు వద్దు... డబుల్ బెడ్‌రూం ఇల్లు ముద్దు.. కోడకు, కోడలు, పండగ రోజు బిడ్డ, అల్లుడు వస్తే ఎక్కడ ఉంటారు, గొర్రె, మేక పిల్లలు ఎక్కడ కట్టేస్తారంటూ ఇంటిపైన పేదలకు ఉండే కలలపైన కేసీఆర్ వ్యాపారం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. సొంత ఇల్లు లేక, కిరాయి కట్టలేక గుడిసెలోనో, వేరే ఇళ్లలోనో ఉన్న పేదలు కేసీఆర్ ఏదో చేస్తారని ఆశించారని, ఒక్కసారి కాదు చెప్పిన కథే సర్పంచి, ఎమ్పీటీసీ, జడ్పీటీసీ, రెండు సార్లు ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల ముందు పదేళ్లలో పాటు చెప్పిందే చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ మోసాలకు, అబద్ధాలకు కాలం చెల్లిందని చెప్పి కేసీఆర్, బీఆర్ ఎస్‌ను బొందపెట్టి తెలంగాణ ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే తాము ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి భద్రాద్రి రామచంద్రుని ఆశీర్వాదంతో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. పేదలు, అర్హులైన వారికే తాము ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, కోటీశ్వరులకు ఇవ్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఏ పథకం ప్రారంభించినా దానిని మొత్తం అమలుచేసే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని, హడావిడిగా ప్రారంభించి అటక మీద పెట్టే ప్రయత్నంచేయమని ఆయన స్పష్టం చేశారు. నాడు ఆకాశమే హద్దుగా ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఉన్న ఊళ్లలో కేసీఆర్ ఓట్లు వేయించుకోవచ్చని, ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ఊళ్లలో తాము ఓట్లు వేయించుకుంటామని, ఇందుకు కేసీఆర్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాటలకు హద్దే లేదని, ఆయన ఆయన మంచి మంచి డ్రెస్‌లు వేస్తూ, తియ్యతియ్యని మాటాలు చెబుతారని ముఖ్యమంత్రి విమర్శించారు. 2022 వరకు దేశంలోని పేదలందరికీ ఇళ్లు కట్టిస్తామని గత ఎన్నిలకు ముందు బీజేపీ మేనిఫెస్టోలో పెట్టారని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద వారు ఎక్కడి ఇళ్లు కట్టించారో బీజేపీ నాయకులు కిషన్‌రెడ్డి, లక్ష్మణ్, ఈటల రాజేందర్ చెప్పాలని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇళ్లు ఉన్న చోట్ల బీజేపీనాయకులు ఓట్లు వేయించుకోవచ్చని, అక్కడ తాము ఓట్లు అడగమని, అసలు రాష్ట్రంలో బీజేపీ ఎన్ని ఇళ్లు ఇచ్చిందో చెప్పాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి తెలిపారు. కానీ పెట్టుబడి దక్కక లక్షలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కనీస మద్దతు ధర కోసం ఢిల్లీ సరిహద్దుల్లో దీక్షలు చేస్తుంటే నరేంద్ర మోదీ ప్రభుత్వం తుపాకీ తూటాలు పేల్చి రైతులను బలి తీసుకుందని ముఖ్యమంత్రి ఆరోపించారు. స్విస్ బ్యాంకుల్లో నల్ల ధనం తెచ్చి పేదల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తానని మోదీ చెప్పారని, రూ.15 లక్షలు కాదు కదా 15 పైసలైనా వేయలేదని ఆయన విమర్శించారు. 2014 ఎన్నికల ముందు సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోదీ చెప్పారని, అలా చేసినట్లయితే ఈ పదేళ్లలో పదేళ్లలో తెలంగాణకు కనీసం 60 నుంచి 70 లక్షల ఉద్యోగాలు వచ్చేవని ముఖ్యమంత్రి అన్నారు.

92 రోజుల్లోనే....

తమ ప్రభుత్వం వచ్చి 92 రోజులు అయిందని, ఈ కాలంలోనే ఎన్నో కార్యక్రమాలు అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, ఇప్పటికే సుమారు 24కోట్ల పైచిలుకు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేశారని ముఖ్యమంత్రి తెలిపారు. పేదలకు మెరుగైన చికిత్సలు అందించేందుకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచామని ముఖ్యమంత్రి అన్నారు. కట్టెల పొయ్యితో అనారోగ్యం బారిన పడుతున్న మహిళలను రక్షించేందుకు యూపీఏ ప్రభుత్వం రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇచ్చిందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదవులు చేపట్టాక రూ.400 సిలిండర్‌ను రూ.1200 చేశారని, రూ.55గా ఉన్న లీటర్ పెట్రోల్ ధరను రూ.110, రూ.50 ఉన్న లీటర్ డీజిల్ ధరను రూ.వంద చేశారని ముఖ్యమంత్రి విమర్శించారు. పెరిగిన సిలిండర్ ధర భరించలేక గ్యాస్ పొయ్యి పైన పడేసి మహిళలు కట్టెలపొయ్యి వైపు వెళుతుంటే అలా వెళ్లవద్దని భావించి రూ.500కే సిలెండర్ ఇస్తామని ఎన్నికల ముందు ప్రకటించామన్నారు. అధికారంలోకి రాగానే రూ.500కు సిలెండర్ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తాను భద్రాచలంలో, ఇల్లెందులో పాదయాత్ర చేస్తున్నప్పుడు, భట్టి విక్రమార్క ఇతర ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తున్న సమయంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నారని, భూమి లేని తమ ఇళ్లకు ఉచిత కరెంటు ఇవ్వాలని, తాము కరెంటు బిల్లులు కట్టలేకపోతున్నామని పేదలు తెలపడంతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ హామీ ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. అధికారంలోకి రాగానే దానిని అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. ఇప్పుడు టీవీ పెట్టుకున్నా, ఫ్యాన్ వేసుకున్నా బిల్లు రాదని, ఆడ బిడ్డలు రూపాయి రూపాయి కూడబెట్టి కరెంటు బిల్లులు కట్టనవసరం లేకుండా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు...

భద్రాచలం రిటైనింగ్ వాల్‌కు రూ.500 కోట్లు...

కాంగ్రెస్‌కు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు బలమైన అనుబంధం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సభలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉన్నారని, ఒకనాడు ఈ జిల్లాలో కాంగ్రెస్‌కు, కమ్యూనిస్టులకు ఎంత వైరుధ్యం ఉన్నా,ఎన్నో రకాల ఇబ్బందులు వచ్చినా ఈరోజు కలిసి ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేయాలని ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యకర్తలు ఎన్ని కేసులైనా తట్టుకున్నారని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా తట్టుకొని నిలబడ్డారని ముఖ్యమంత్రి కొనియాడారు. 2014, 2018తో పాటు మొన్నటి శాసనసభ ఎన్నికల్లోనూ బీఆర్ ఎస్‌కు ఒక్కో సీటు చొప్పునే ఖమ్మం జిల్లా ప్రజలు ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. మొదటి నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు కేసీఆర్‌ను నమ్మలేదని, కేసీఆర్ మాయమాటలకు లొంగలేదని, అందుకే ఇందిరమ్మ ఇళ్లు వంటి మంచి కార్యక్రమాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచే మొదలుపెట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన అయిదు గ్రామాలను తిరిగి భద్రాచలంలో కలపాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే పొడెం వీరయ్య కోరారని, రాముల వారి ఆలయం అభివృద్ధిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అడిగారని ముఖ్యమంత్రి తెలిపారు. గోదావరి ఉప్పొంగి ఏటా భద్రాచలం ఊళ్లోకి, ఇళ్లలోకి నీరు వస్తుండడంతో రిటైనింగ్ వాల్ కట్టాలని తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే నిర్ణయించి రూ.500 కోట్లు మంజూరు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజలు కష్టాలు తీర్చాల్చిన బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. సభ అనంతరం పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లెందు నియోజకవర్గాలకు చెందిన మహిళలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు.

యాదగిరిగుట్ట, భద్రాచలం ఆలయాల్లో ముఖ్యమంత్రి పూజలు...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు చేశారు. ముఖ్యమంత్రి దంపతులకు ఆలయంలో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి భద్రాచలం వెళ్లారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.

చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ముఖ్యనేతలతో కేసీఆర్ భేటీ

హైదరాబాద్, నేటిధాత్రి:
బంజారాహిల్స్ నంది నగర్ నివాసంలో కేసీఆర్ చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. లోక్‌సభ ఎన్నికల కార్యాచరణ, బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థిపై సమావేశంలో చర్చిస్తున్నారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యేలు పైలట్ రోహిత్ రెడ్డి, మెతుకు ఆనంద్, మహేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్, సబితా ఇంద్రారెడ్డి కుమారుడు కార్తీక్ రెడ్డితో పాటు పలువురు హాజరయ్యారు.

సీఎం రేవంత్ క్షమాపణలు చెప్పాలి

ఎమ్మెల్సీ కవిత డిమాండ్

నేటిధాత్రి, డెస్క్ :
అగ్రవర్ణాలకు సంబంధించిన సీఎం రేవంత్‌రెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖను అవమానించారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఇది చాలా దౌర్భాగ్యమని.. సీఎం వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ఆమె సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ లో పూలే విగ్రహం పెట్టాలని స్పీకర్‌కు వినతిపత్రం ఇస్తే ఆనాడు కూడా దళితుడుకి వినతిపత్రం ఇచ్చారని రేవంత్ అవమానించారని గుర్తు చేశారు. అప్పుడు ఓపికపట్టామని.. ఇవాళ సాక్షాత్తు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా భట్టి విక్రమార్కను అవమానించారన్నారు. సీఎం వెంటనే భట్టి విక్రమార్క, కొండా సురేఖలకు క్షమాపణలు చెప్పాలన్నారు. ఇవాళ మహిళలకు 47శాతం రిజర్వేషన్లతో ఉద్యోగాలు ఇచ్చామని రేవంత్‌రెడ్డి అబద్ధాలు చెప్పారన్నారు. గురుకులాల్లో 85శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఆనాడు కేసీఆర్ జీవో ఇచ్చారని.. దాన్ని కాంగ్రెస్ తీసివేసిందన్నారు. సీఎం చెప్పేవన్నీ అబద్ధాలేనని.. యువతను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. విద్యార్థులను మోసం చేయొద్దని.. బీసీలకు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందు కోసమే రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కులగణన విషయంలో కాలయాపన చేయొద్దని.. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనన్నారు. ఖచ్చితంగా లోకల్ బాడీ ఎన్నికలకు ముందే 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. అందరికీ అండగా తాము అండగా ఉంటామని.. జై భీం.. జై బీసీ, జై పూలే నినాదంతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు.

కరీంనగర్ వేదికగా పార్లమెంట్ ఎన్నికల

కదనరంగంలోకి కేసీఆర్

కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్

కరీంనగర్, నేటిధాత్రి:
కరీంనగర్ వేదికగా జరగబోయే బీఆర్ఎస్ కదనభేరికి భారీగా కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలిరావాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ నెల 12న సాయంత్రం 4 గంటల సమయంలో ఎస్ఆర్ఆర్ మైదానం నుంచి పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. కదనభేరి బహిరంగ సభ వేదిక నుంచి వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు.

పార్లమెంట్‌లో తెలంగాణ గొంతు వినిపించాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినట్లే.. గత పదేండ్లలో కేంద్రంపై పోరాటం చేసి తెలంగాణ హక్కులను సాధించుకున్నాం. ఇది తెలంగాణ ప్రజలకు తెలుసు. ఢిల్లీలో బీజేపీ, తెలంగాణలో కాంగ్రెస్ ఉంది. మరి బీఆర్ఎస్ ఎంపీలు ఎందుకు అని కొందరు ప్రశ్నిస్తున్నారు. వారికి ధీటుగా సమాధానం కేసీఆర్ చెప్తారు. ఎందుకంటే గులాబీ జెండా ఎంపీలు పార్లమెంట్‌లో తమ గళాన్ని విప్పి ఎన్నో సాధించుకున్నారు. ఇప్పుడు మరింత అవశ్యకత ఉన్నది. తెలంగాణ స్పృహ, సోయి ఉండాల్సిన ఎంపీలు ఢిల్లీలో ఉండాల్సిన అవసరం ఉందని వినోద్ కుమార్ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు నెలలు దాటింది. మేడిగడ్డలో మూడు పిల్లర్లు కుంగి.. మూడు నెలలు గడుస్తున్నా.. ఇంకా పనులు మొదలు పెట్టలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ జెండా గెలిచి ఉంటే, కేసీఆర్ సీఎం అయి ఉంటే.. మేడిగడ్డలో కుంగిన పిల్లర్ల వద్ద పనులు మొదలు పెట్టి.. పూర్తి చేసేవారు. మిడ్ మానేరు, ఎల్ఎండీ నింపుకుని పంట పొలాలకు నీళ్లు ఇచ్చేవాళ్లం. తెలంగాణ గుండెతోని ఆలోచిస్తేనే తెలంగాణ సమస్యలు అర్థమవుతాయి. ప్రజలకు ఏది అత్యవసరం అనేది ఆలోచించాలి. పంట పొలాలు ఎడిపోతుంటే రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. కొంతమంది రైతులు ఎండిపోతున్న పంటకు నిప్పు పెడుతున్నారని తెలిసింది. ఏడుపు వస్తున్నది. ఎందుకు ఈ తెలంగాణకు గోస. కేసీఆర్ ఉంటే అడ్డు పడైనా నీళ్లు తీసుకోచ్చేవారని రైతులు అంటున్నారని వినోద్ కుమార్ తెలిపారు.

వంద రోజుల వరిపాలనలో సాగునీరు ఇవ్వలేకపోయింది కాంగ్రెస్ ప్రభుత్వం. రైతుబంధు రైతుకు అవసరం ఉన్నప్పుడు ఇవ్వాలి. మరి రైతులకు రైతుబంధు పంపిణీలో, నీళ్ల పంపకాల్లో ఇబ్బంది పెడుతున్నారు. ఈ విషయాలపై రేపు కేసీఆర్ బహిరంగ సభలో ప్రస్తావిస్తారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి.. తెలంగాణ గొంతు వినిపించాలి. రేపటి సభకు సిరిసిల్ల, హుస్నాబాద్, మానకొండూరు, వేములవాడ, చొప్పదండి, హుజురాబాద్, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను దిగ్విజయం చేయాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు.

మహిళా సదస్సుకు విస్తృత ఏర్పాట్లు

- లక్షమంది మహిళలు వచ్చే అవకాశం
- వారికి ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు
- అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్, నేటిధాత్రి:
సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం నిర్వహించనున్న రాష్ట్ర మహిళా సదస్సు ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత ఉన్నతాధికారులతో సోమవారం సమీక్షించారు. రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ ఈ మహిళా సదస్సుకు దాదాపు ఒక లక్ష మంది స్వయం సహాయక మహిళా సభ్యులు పాల్గొంటున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సదస్సు ప్రాంగణంలో సరిపడ సీట్లు, త్రాగునీరు, మొబైల్ టాయిలెట్స్, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. ప్రాంగణ సమీపంలో ఆయా జిల్లాల నుండి వచ్చే బస్సులకు పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని, గేట్ ల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రాంగణంలో వారికి సిద్ధంగా ఉంచిన సీట్ల వద్దకు చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. సదస్సులో పాల్గొనే ప్రజా ప్రతినిధులకు, పాల్గొంటున్న మహిళలకు సరిపడ సీటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆమె పేర్కొన్నారు. మైక్ సిస్టం ఏర్పాటు, బ్యారికేడింగ్, ప్రత్యేక క్యూ లైన్లు తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు..ఈ సమావేశంలో డిజిపి రవి గుప్త, అడిషనల్ డీజీ అభిలాష బిస్త్, సిటీ పోలీస్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానీయా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ రోనాల్డ్ రోస్, మున్సిపల్ శాఖ డైరెక్టర్ దివ్య, పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, హైదరాబాద్ , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్లు అనుదీప్ ,గౌతమ్ , సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరి కృష్ణ, సిటీ అదనపు పోలీసు కమిషనర్ విక్రమ్ జిత్ మాన్, రోడ్లు భవనాలు శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ గణపతి రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
12-03-2024 మంగళవారం

సాయుధ పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్

వనపర్తి నేటిదాత్రి:

కేంద్రంలో వనపర్తి జిల్లా కేంద్రంలో సాయుధ కేంద్ర పోలీసు బలగాలతో జిల్లా శ్రీమతి ఎస్పీ కె . రక్షితమూర్తి ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి సంఘటనలు జరగ కుండా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామ ని అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి డి.ఎస్.పి వెంకటేశ్వ రరావు ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రామరాజు వినోద్ కుమార్ రిజర్వు సిఐ శ్రీనివాస్ వనపర్తి సిఐ నాగభూషణం టౌన్ ఎస్ఐ జయన్న పోలీసులు పాల్గొన్నారు.

అధికారమే అన్ని పార్టీల లక్ష్యం !

నేటిధాత్రి, డెస్క్ :

దేశంలో రాజకీయాల తీరు మారుతోంది. అధికారమే లక్ష్యంగా ఎత్తులు పైఎత్తులు వేస్తున్నారు. రాజకీయ నాయకులు కూడా తమకు ఎక్కడ అనుకూలమో అక్కడ చేరుతున్నారు. అధికారమే పరమావధిగా నేతలు పావులు కదుపుతున్నారు. తెలంగ్ఱాణలె ఎన్నికైన ప్రజాప్రతినిధులంతా అధకార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఓటమి చెందిన లేకుంటా ఇంతకాలం రాజకీయంగా అవకాశం కోల్పోయిన వారంతా బిజెపిలో చేరుతు న్నారు. ఎపిలో బిజెపితో పొత్తుకోసం వెంటపర్లాడిన టిడిపి-జనసేన కూటమి ఎట్టకేలకు ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామ్యం అయ్యింది. మొత్తంగా రాజీయ నాయకులు గెలుపు ఎలా అన్న సూత్రం ఆధారంగా తమ రాజకీయాలను నెరపుతున్నారు. అయితే ప్రజలు సచ్ఛీల రాజకీయాలను కోరుకుంటున్నారు. బతకాడానికి అవకాశాలు కలిగేలా పాలన చేసే నేతలు రావాలని ఆశిస్తున్నారు. ప్రజలకు కావాల్సింది సమస్యలను పరిష్కరించడం.. శాంతిభద్రతలను పరిరక్షించడం..అవినీతికి దూరంగా ఉండడం ముఖ్యం. ప్రజలు విజ్ఞులు. రాజకీయ నేతలను మించి ఆలోచన చేయగలరు. రాజకీయ నేతలు అదేపనిగా తాయిలాలు ఎందుకు ఇస్తున్నారో తెలుసుకోగలరు. చిత్తశుద్ధితో పనిచేస్తున్నారా లేదా తెలుసుకోగలరు. అందుకే ఎప్పుడైనా ఫలితాలు ప్రజల విజ్ఞతకు దర్పణంగా చూడాలి. వారు విచక్షణతో వేసిన ఓటుగా భావించాలి. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కూడా అన్నాహజారే స్ఫూర్తితో అవినీతికి వ్యతిరేకంగానే రాజకీయాల్లోకి వచ్చారు. ఢిల్లీలో కొత్తగా ప్రయోగాలు చేయడానికి ఏమీ లేకున్నా సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చారు. దాని ప్రభావం పంజాబ్‌పై పడింది. సాగుచట్టాలపై మొండి వైఖరి కారణంగా పంజాబ్‌లో బిజెపి భారీ మూల్యం చెల్లించుకుందనే చెప్పాలి. అయితే పన్నుల రూపంలో వసూలు చేస్తున్న ఆదాయాన్ని పాలకులు సంక్షేమం పేరిట అప్పనంగా నగదుబదిలీలు, ఉచిత పంపిణీ పథకాలతో ప్రజలను ఓట్ల యంత్రాలుగా మారుస్తున్నారు. ఈ విషయంలో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఢిల్లీ ముందంజలో ఉంది. తాత్కాలికంగా ఇది మంచి ఫలితమే ఇచ్చినా అభివృద్ధికి నిరోధకంగా తయారవుతుందని గుర్తించాలి. ఇకపోతే యూపిలో యోగి ఆదిత్యనాథ్ రాకుముందు ఉన్న యూపికి..నేటి యూపికి భారీ తేడాను గమనించవచ్చు. ఎస్పీ కాలంలో అక్కడ గూండారాజ్యం కొనసాగింది. ములాయం సిఎంగా ఉన్నప్పుడు, అఖిలేశ్ యాదవ్ సిఎం అయిన తరవాత కూడా ఇదే కొనసాగింది. గుండాలు తమ ఇష్టం వచ్చినట్లుగా రాజ్యాన్ని ఏలారు. యూపిలో పాలనపై దృష్టి పెట్టిన యోగి గూండాలను నిర్దాక్షిణ్యంగా అణచివేశారు. అక్రమార్కులకు సింహస్వప్నంగా నిలిచారు. శాంతిభద్రతలకు ప్రాధాన్యం ఇచ్చారు. గ్రామాల్లో ప్రజలు నిర్భయంగా తమ పనులు చేసుకునే విధంగా పాలనను తీర్చి దిద్దారు. రేపులు, దందాలు చేసే వారిని అణచివేశారు. ఈ క్రమంలోనే ప్రజలు మరోమారు యోగికి పట్టం కట్టారని తెలుసుకోవాలి. ప్రజల పాలనను మరచి ఇప్పుడు ప్రశాంత్ కిశోర్ లాంటి వారిపై ఆధారపడి గెలుపు ఎలా అనే సూత్రాన్ని పాటించాలనుకునే వారికి ప్రజలు ఎప్పటికప్పుడు బుద్ధ ఇచెబుతూనే ఉన్నారు. నిజానికి ప్రజలకు కావాల్సింది ఇది కాదు. వారికి ప్రశాంత జీవనం, బతకడానికి అవకాశాలు కావాలి. ప్రజలను ప్రేమతో,పనులతో గెలవాల్సిన పాలకులు ఎదుటి వారిని శతృవులుగా చూస్తున్నారు. సవాళ్లు విసురుతున్నారు. అభివృద్ధి, పాలన తదితర అంశాలనే ప్రధానంగా దృష్టి సారిస్తే ప్రలజు తప్పకుండా ఆదరిస్తారు. అయినా కాంగ్రెస్ తన రాజకీయాల తీరును మార్చుకోవడం లేదు,. అధికార బిజెపి తప్పులను ఎత్తిచూపి తాము ఎలా ముందుకు పోవాలనుకుంటున్నామో..ప్రత్యామ్నాయం ఎందుకో చెప్పడం లేదు. కొడుకు, కూతురు మాత్రమే కాంగ్రెస్ అన్న విధానంలో ఉన్న సోనియా తీరు ప్రజలకు రుచించలేదు. అందుకే వారు ఎక్కడ ప్రచారం చేసినా కాంగ్రెస్ ఓటమి పొందుతోంది. ఇండియా కూటమి కూడా బలంగా అడుగులు వేయడం లేదు. బెంగాల్లో తృణమూల్ ఒంటరి పోరాటం చేస్తామని ప్రకటించింది. ఇది కాంగ్రెస్‌పై నమ్మకం లేకనే అని తెలుసుకోవాలి.ప్రతిఎన్నికల్లో గెలుపోటములు సమజమే అయినా గెలిచిన వారి ప్రత్యేకతను మాత్రమే చర్చించాలి. ఇదే క్రమంలో జాతీయ కాంగ్రెస్ తిరుగులేని పతనాన్ని లిఖించు కుంది. తాజా ఎన్నికల ఫలితాలతో దేశంలోనే కాంగ్రెస్ ఒక అప్రధాన రాజకీయ శక్తిగా మిగిలిపోయింది. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవాన్ని పునరుద్ధరించేందుకు చేస్తున్న ప్రయత్నా లు ఫలించడంలేదు. ఇండియా కూటమి పెట్టినా పెద్దగా ముందుకు కదలడం లేదు. ఇందుకు కారణాలను వారే విమర్శ చేసుకోవాలి. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్ పునరుజ్జీవానికి ఎంతగా ప్రయత్నం చేసినా ప్రజలను ఆకట్టుకోలేక పోయారు. అంటే ప్రజలు నమ్మగలిగేలా వారి ప్రయత్నాలు లేవనే చెప్పాలి. పదేళ్ల యూపిఎ పాలనలో మన్మోహన్‌ను కీలుబొమ్మ ప్రధానిగా పెట్టుకున్న సోనియా,రాహుల్‌లు అవినీతిలో మునిగి తేలారు. గత పదేళ్ల యూపిఎ పాలనతో పోలిస్తే మోడీ పదేళ్ల పాలన వెయ్యి రెట్లు మెరుగన్న భావనలో ప్రజలు ఉన్నారు. గతంలో తమ పాలనలో ప్రజల విశ్వాసాన్ని చూరగొనడంలో కాంగ్రెస్ విఫలమయింది. తత్ఫలితంగానే అధికారాన్ని మళ్లీ కైవసం చేసుకోలేకపోయింది. అందుకే ప్రస్తుత నాయకత్వంలో కాంగ్రెస్ మళ్లీ జాతీయ రాజకీయాలలో ప్రధాన శక్తి కావడం అసంభవమనే చెప్పాలి. ప్రజలతో మమేకం కావడం ద్వారా వారి మనసులను గెలుచునే రాజకీయాలు చేయాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు. ప్రజలను నమ్మించేలా కార్యక్రమాలు ఉండాలి. కార్యాచరణ ఉండాలి. అప్పుడే విజయానికి చేరువ అవుతారు.

బీజేపీ అన్యాయాలను ఎలా విస్మరిస్తారు

- ప్రజలు ఆదరించడానికి ప్రాతిపదిక ఉందా
- ఎపీలో బిజెపి ఎలాంటి వ్యూహం అనుసరిస్తుందో ?

డెస్క్, నేటిధాత్రి:

ఎన్‌డిఎలో టిడిపి చేరడంతో ఇప్పుడు బిజెపి ఎపి ఎన్నికల్లో కీలకం కాబోతున్నది. అయితే విబజన తరవాత బిజెపికి పెద్దగా ఆదరణ దక్కలేదు. ఇప్పుడు టిడిపి-జనసేనతో కలసి పోరాదుతున్న వేళ ప్రజలకు ఎలాంటి హామీలు ఇస్తారన్నదే ముఖ్యం. ఎలా వారి మనసులు గెల్చుకుంటారన్నది కూడా ముఖ్యం. అధికారం నిలుపుకోవడం కోసం బిజెపి దక్షిణాదిలో ఎక్కువ సీట్లు సంపాదించే క్రమంలో పొత్తులకు ప్రాధాన్యం ఇస్తోంది. ఇంతకాలం ఎపిలోనూ పాగా వేస్తామని అంటూ వచ్చిన నేతలు ఇప్పుడు డిపితో కలసి పోరాడబోతున్నారు. తాడూ బొంగరం లేని చోట ఆట ఎలా ఆడుతారో బిజెపిని చూసి నేర్చుకోవాలేమో. ఎందుకంటే ఎపి విషయంలో బిజెపి తీరు దారుణంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ చేసిన నిర్వాకాలను ఎండగడుతూ వచ్చిన బీజేపీ కూడా తాము అధికారంలో లేని రాష్ట్రాల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన అనంతరం... విభజిత ఆంధ్ర ప్రదేశ్‌కు జరిగిన అన్యాయాన్ని పట్టించుకోలేదు. తెలంగాణకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు మేలు చేయక పోగా, పునర్వ్యస్థీకరణ చట్టం-2014లో పేర్కొన్న రెవెన్యూలోటు భర్తీ, వెనుకబడిన 7 జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, విశాఖకు రైల్వేజోన్ తదితర కీలకమైన అంశాలను; పార్లమెంట్ సాక్షిగా ఇస్తామని వాగ్దానం చేసిన రాష్ట్రానికి ప్రత్యేక హోదా అంశాన్ని పక్కన పెట్టేసింది. ఆంధప్రదేశ్ పునర్వ్యస్థీకరణ చట్టం-2014 ప్రకారం 9వ షెడ్యూల్‌లో 91 సంస్థలు, 10వ షెడ్యూల్‌లో 142 సంస్థలు ఉన్నాయి. వీటిని రెండు తెలుగు రాష్ట్రాల మధ్య విభజన; ఉద్యోగుల విభజన; ఆస్తులు, అప్పులు, ఆదాయ విభజన వంటి అంశాలు ఇంకా పూర్తికాలేదు. ఆంధప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం అని బీజేపీ చెబుతోంది. ప్రత్యేక హోదా వల్ల ఒరిగేదేమిటని ప్రశ్నించిన తెలుగుదేశం పార్టీ ఇప్పుడు తన ఉనికి కోసం బిజెపి పంచన చేరింది. ఆంధప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఐదేళ్లు కాదు.. పదేళ్లు ఇవ్వాల్సిందేనని విభజన బిల్లు ఆమోదం పొందే సందర్భంలో రాజ్యసభలో పట్టుబట్టి, గొంతెత్తి పోరాడిన బీజేపీ నేతలు ప్రత్యేక హోదాను పక్కన పెట్టిన తీరు మోసం చేయడం తప్ప మరోటి కాదు. రాజకీయ కారణాల వల్లనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వడం లేదని ప్రజలకు కూడా అర్థమైంది. ఈ నేపథ్యంలోనే కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై చర్చ మరోసారి మొదలైంది. కేంద్రం నియంతృత్వ ధోరణిని అవలింబిస్తోందని ప్రాంతీయపార్టీల నేతలు అంటున్నారు. ఇదే సమయంలో సమీప భవిష్యత్తులో దేశంలో చోటు చేసుకోబోయే రాజకీయ పరిణామాల్ని సైతం చర్చిస్తున్నారు. గత కొంతకాలంగా ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాలతో సంప్రదించకుండా కొన్ని అంశాల్లో ఏకపక్షంగా తీసుకొంటున్న నిర్ణయాలతో ఆందోళన చెందుతున్నారు. కేంద్రంలో ఇటీవల వరకూ ఎవరు అధికారంలోకి వచ్చినా ఏకపక్ష పోకడలు పోవడం ఎక్కువగా కనిపిస్తోంది. కేంద్రంలో సుదీర్ఘ కాలం అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు... రాష్ట్రాలను చిన్నచూపు చూసేది. రాజకీయ ఫిరాయింపులను ప్రోత్సహించింది. దీంతో దానికి వ్యతిరేకంగా దేశంలో అనేక ప్రాంతీయ పార్టీలు పుట్టుకొచ్చాయి. ప్రాంతీయ అస్తిత్వం, ఆత్మగౌరవం, రాష్ట్రాల హక్కుల పరిరక్షణ అనే అంశాల ఆధారంగానే అవి ప్రజల విశ్వాసాన్ని చూరగొని అధికారంలోకి రాగలిగాయి. ఇప్పుడు బిజెపి కూడా అదే పద్దతిలో రాష్ట్రాలను చూస్తోంది. విభజన హామీలను నెరవేర్చే విషయంలో ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణకూ న్యాయం జరగలేదు. ఇందుకు కూడా రాజకీయాలే కారణం. విభజన బిల్లులో పేర్కొన్న ప్రకారం తెలంగాణకు ఇవ్వాల్సిన కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం, కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా; నీతి ఆయోగ్ సిఫార్సు మేరకు మిషన్ భగీరథ, మిషన్ కాకతీయలకు రూ. 24,000 కోట్ల ఆర్థిక సాయం వంటివి అనేకం పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్రాలను బలహీన పర్చడం వలన సాధించేదేమీ ఉండదని ప్రధాని నరేంద్ర మోదీ గ్రహించడం లేదు. ఇది ఓరకంగా ప్రజలను విస్మరించడమే అని బిజెపి కూడా గుర్తించడం లేదు. రాజ్యాంగ బద్ధంగా లభించాల్సిన నిధులు, హక్కులు బదలాయించి సమాఖ్య స్ఫూర్తిని చాటుతామన్న తొలినాళ్ల హామీలను మోడీ విస్మరించారు. ఈ క్రమంలో పొత్తులతో ముందుకు వస్తున్న బిజెపి ప్రజలకు ఏ రకంగా హామీలు ఇస్తుందన్నది ఆసక్తిగా మారింది.

దిశశ్చ నారాయణః

(ఆధ్యాత్మిక చింతన)

తిరుమల, నేటిధాత్రి:

దిక్కులకు మనం తూర్పు, పశ్చిమం అని ఇలా దిక్కులు పెట్టుకున్నాం. మనకు కనిపించిన వాటిలో సూర్యుడు ఎప్పటికీ ఉండువాడు కనక ఆ సూర్యుడు ఎక్కడ కనపడితే అది తూర్పు అని ఇలా దిక్కులు ఏర్పాటుచేసుకున్నాం. ఆ దిక్కులను బట్టి ప్రతి దిక్కులు ఆగ్నేయం, ఈశాన్యం అని ఇలా పెట్టుకున్నాం. మరి ఈ అనంతమైన విశ్వంలో సూర్యుడి కంటే పెద్ద నక్షత్రాలు ఎన్నో ఉన్నాయి. ఒక వేల మనం సౌరమండలాన్ని దాటి బయటికి వెళ్తే మనం దిక్కులు ఎట్లా చెప్పగలం ? దిక్కులనేవి ఒకేలా ఉండవు. అందుకే మన పూర్వులు చాలా అందంగా చెబుతారు. ఇప్పుడు మనం చూసే తిరుమలని ఉత్తర తిరుమల అని అంటారు. మరి దక్షిణ తిరుమల అని కూడా ఒకటి ఉంది. ఆండాళ్ తల్లి తను వెయ్యి గంగాలాల్లో పాయసం పెడతానని మొక్కుబడి చేసింది, ఆయన పేరు సుందరభాహు స్వామి. ఆ ఉందరభాహు స్వామి ఉండే ప్రదేశాన్ని దక్షిణ తిరుమల అని అంటారు. ఉత్తర దక్షిణాలు ఎవరిని బట్టి నిర్ణయం చేసారు అంటే, ఈ సూర్యుడిని బట్టి చేయలేదు. భగవంతుడిని బట్టి నిర్ణయం చేసారు. ఈ భూమిపై మొదటగా కనిపించిన భగవంతుడు 'శ్రీరంగ నాథుడు', ఆయనను బట్టి చెప్పారు. మొదట శ్రీరామ చంద్రుడి ఇలవేల్పు అతడు. తరువాత ఉభయ కావేరీ మధ్యన చేరి ఉన్నాడు. సూర్యుడికి కూడా కాంతినిచ్చేవాడు ఆ భగవంతుడే కదా. భగవద్గీతలో భగవంతుడు ఇదే చెప్పాడు. ఉపనిషత్ కూడా ఈ విషయమే చెబుతుంది. నతత్ర సూర్యో భాతి నచంద్ర తారకంనేమా విద్యుతో భాతి కుతోయమగ్నిఃతమేవ భాంతమనుభాసితర్వం తస్య భాస సర్వమిదం విభాసి ఈ కాంతి నిచ్చే గోళాలు ఏవీ సహజంగా కాంతి నివ్వడంలేదు. వెనకాతల ఆయన లేకుంటే ఆ కనిపించే సూర్య గోళం కూడా మూలన పడి ఉండాల్సిందే. అందుకే మనకు శ్రీరంగనాథుడు ఎక్కడ ఉంటే సూర్యుడు ఉన్నట్టు లెక్క. దాన్ని బట్టి దిక్కులు. శ్రీరంగం మధ్యలో ఉంది ఇటు వెంకటేశుడు ఉన్నాడు, అటు సుందరబాహు స్వామి ఉన్నాడు. అందుకే వెంకటేశుడు ఉన్న ప్రాంతాన్ని ఉత్తర తిరుపతి అని, సుందరబాహు స్వామి ఉన్న ప్రదేశాన్ని దక్షిణ తిరుపతి అని అంటారు.

EAST
NORTH
SOUTH
WEST

రాజకీయాల్లో రాటుదేలలేకపోతున్న కాంగ్రెస్

- స్వయంకృత రాజకీయాలతో పార్టీ వీడుతున్న నేతలు
- వంశపారంపర్య నాయకత్వపై ప్రజల్లో అసహనం

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

వరుస పరాజయాలు,పరాభవాలు ఎదురవుతున్నా కాంగ్రెస్‌లో ఆత్మవిమర్శ కానరావడం లేదు. పటిష్టమైన నాయకత్వాన్ని నిర్మించుకోవాలన్న ఆలోచనచేయడం లేదు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసుకునే చర్యలపై దృష్టి పెట్టడం లేదు. వందిమాగధ పొగడ్తలకు అలవాటు పడ్డ ప్రాణాలు నిజాలు గ్రహించడం లేదు. 2019 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ అవమానకరమైన పరాజయం మూట గట్టుకున్న అనంతరం కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాహుల్ గాంధీ రాజీనామా చేయడం ద్వారా తానో అసమర్థ నేతగా నిరూపించుకున్నారు. పార్టీ సారథ్యాన్ని తల్లి సోనియా గాంధీ చేపట్టాక కూడా మార్పు రాలేదు. ఆమె సారథ్యం తాత్కాలికమే అని వారే చెప్పుకున్నారు. తరవాత కాంగరెస్ అధ్యక్షుడిగా మల్లికార్జున ఖర్గే వచ్చారు. ఆయన కూడా ఉత్సవ విగ్రహంగా మారారు. ఈలోగా కాంగ్రెస్ వృద్ధులు అనేకులు పార్టీని వీడం ద్వారా నాయకత్వంపై ఒత్తిడి పెంచారు. ఇప్పటికీ సోనియా కుటుంబ నియంత్రణ లోనే కాంగ్రెస్ కొనసాగుతోంది. ఇది కాంగ్రెస్‌కు ఎటువంటి మేలు చేసిందని గమనిస్తే..వరుస పరాజయాలే నిదర్శనంగా చూడడాలి. 2019 తరవాత కాంగ్రెస్ బలోపేతానికి వచ్చిన అవకాశాలను చేజార్చుకుంది. కాంగ్రెస్ విధానాలు కావచ్చు..మోడీ ఎత్తులు కావచ్చు..కాంగ్రెస్ కూరుకుపోయిన బురద నుంచి బయటకు రాలేక.. స్నేహహస్తం చాచలేక చస్తోంది. వచ్చిన ప్రతి అవకాశాన్ని కాంగ్రెస్ జారవిడుచుకుంటోంది. మరి ఇప్పుడేం చేద్దామన్న ఆలోచన కూడా చేయలేకపోతోంది. ఇండియా కూటమి కూడా బలోపేతంగా లఏదు. కాంగ్రెస్ నాయకత్వంలో పనిచేయడం చాలాపార్టీలకు రుచించడం లేదు. నాయకుడిగా రాహుల్

విఫలమయ్యారు. ప్రియాంక విఫలం అయ్యింది. అయినా ఇంకా ప్రయోగాలు చేస్తూనే ఉన్నారు. పార్టీ శ్రేయస్సు కోసం, పార్టీ భవిష్యత్తు కోసం సోనియా కుటుంబం నిజాయితీగా పార్టీనాయకత్వం నుంచి నిష్క్రమించడం ద్వారా కొత్త రక్తాన్ని ఎక్కించాలి. రాష్ట్రాల్లోను, జాతీయ రాజకీయాలలోనూ కాంగ్రెస్‌ను ఒక ప్రధానశక్తిగా నిలపగల శక్తి సామర్థ్యాలు తమకు లేవని రాహుల్, ప్రియాంకలు తమకుతావే నిరూపించుకున్నారు. వరుసగా వచ్చిన ఎన్నికల్లో ఎక్కడా నాయకత్వ లక్షణాలను వీరు ప్రదర్శించలేక పోయారు. వంశపారంపర్యంగా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని నేతలుగా ఎదగలేదు. మరో ముఖ్య విషయమేమిటంటే కాంగ్రెస్ నాయకత్వం వంశపారంపర్యమన్న విమర్శలతో ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడంలో నరేంద్ర మోదీ విజయవంతమవుతున్నారు. గత కాంగ్రెస్ వైఫల్యాలపైనే చర్చలు జరిగేలా చేయడం ద్వారా మోదీ తన ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల దృష్టికి వెళ్లకుండా చేసుకుంటున్నారు. ఇందిరాగాంధీ, అత్యవసర పరిస్థితి గురించిన ప్రస్తావనలతో తిప్పికొడుతున్నారు. చైనాకు అరుణాచల్ భూమిని కోల్పోవడం ,కర్తార్‌పూర్ సాహిబ్‌ను నెహ్రూ కారణంగానే కోల్పోయామని మోడీ అంటారు. అలాగే కాశ్మీర్ చిచ్చుకు కూడా నెహ్రూ కారణమని విమ్మలు సంధిస్తున్నారు. ఇవన్నీ కూడా నిజాలే. ఇవన్నీ కూడా ఇప్పుడు కాంగ్రెస్‌కు చుట్టుకునేలా చేస్తున్నారు. వీటిని సమర్థంగా తిప్పికొట్టగల శక్తి రాహుల్ లేదా ప్రియాంకలకు లేదు. అందుకే వారి నాయకత్వ వైఫల్యం బయటపడుతూనే ఉంది. కాంగ్రెస్‌లో బలమైన నేతలు వెళ్లిపోతున్నా ఆపలేకపోతున్నారు. ప్రభుత్వాలు కూలుతున్నా చేష్టలుడిగి చూస్తున్నారు. అన్నింటికి మించి ప్రజలతో కలసి సాగలేక పోతున్నారు. రాష్ట్రాల్లో బలమైన నేతలను నాయకులుగా ప్రోత్సహించడం లేదు. ఈ కారణంగా రాష్ట్రాల్లో కూడా బలమైన పునాదులు లేకుండా పోతున్నాయి. వారసత్వంగా నాయకత్వం లభించడం సమస్యను మరింత సంక్లిష్టం చేస్తోంది. తన తండ్రి, నానమ్మ, ముత్తాత గురించి పదేపదే ప్రస్తావించడం తప్ప మరో విషయం రాహుల్‌కు తెలియడం లేదు. దేశ రాజకీయాలపై అవగాహన లేకుండా పోయింది. వర్తమాన రాజకీయాలకు అనుగుణంగా తన నాయకత్వాన్ని నిరూపించుకోలేక పోతున్నారు. అందుకే వారు విజయం కాలేరని రుజువయ్యింది. ప్రజలు కూడా వారి గురించి పట్టించుకోవడం మానేశారు. దీంతో కాంగ్రెస్ తన గొయ్యిని తానే తవ్వుకుంటూ పోతోంది.

సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ప్రగతి విద్యార్థులు

రామడుగు, నేటిధాత్రి:

చిన్నప్పుడు చదువుతోపాటు ఆటపాటలతో ఆనందంగా గడిపిన పాఠశాలలో స్నేహితులంతా ఒక్కచోట చేరి గత స్మృతులను గుర్తు చేసుకుని ఆనందంగా ఇరవై ఐదు ఏళ్లకు తిరిగి అదే పాఠశాలలో సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఆత్మీయ సమ్మేళనం జరుపుకొని ఆనందంగా గడిపారు. వివరాలలోకి వెళ్ళితే కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని ప్రగతి విద్యానికేతన్ హైస్కూల్ 1998-99 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన విద్యార్థులు అపూర్వ ఆత్మీయ సమ్మేళనం సిల్వర్ జూబ్లీ వేడుకలను గోపాలరావుపేటలోని శ్రీప్రగతి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకల కార్యక్రమంలో భాగంగా అప్పటి పూర్వ విద్యార్థులంతా ఒక్కచోట చేరటం ఆనందదాయకంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఇరవైఐదు ఏళ్లకు చదువుకున్న పాఠశాలలో స్నేహితులంతా కలిసి తమ చిన్ననాటి గతస్మృతులను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆనందంగా పరవశించారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చిన్ననాటి స్నేహం బంధం జీవితంలో ఎప్పటికీ మర్చిపోకుండా శాశ్వతంగా ఉండిపోతుందని అభిప్రాయపడ్డారు. చిన్ననాటి గత స్మృతులను మననం చేసుకుంటూ వారికళ్ళల్లో ఆనంద బాష్పాలు చెమ్మగిల్లాయి. ఈకార్యక్రమంలో అప్పటి పాఠశాల యాజమాన్యం కర్ర శ్యాంసుందర్ రెడ్డి, అన్నదానం రాధాకృష్ణ, అట్ల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు నముండ్ల రమేష్ లను శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు హాజరైన రజితపరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, నేటిధాత్రి:

ఉప్పల్ డివిజన్ లోని పలు కాలనీల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

సాయిరామ్ కాలనీ రెడ్డి మహిళా సమైక్య అద్వర్యం లో ,మరియు లక్ష్మీనారాయణ కాలనీ తదితర ప్రాంతాలలో జరిగిన వేడుకలలో రజితపరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిర్వహించిన పలు రకాల పోటీలలో ప్రతిభ కనబర్చిన మహిళలకు బహుమతులను అందచేశారు.

కార్యక్రమంలో సునీత ,సువర్ణ ,ప్రమోద ,రామ,ప్రేమలత,మమతా ,ఉమా రాణి ,అనిత రాణి జోతి చంద్ర కళ ,రజిత ,అరుణ వినోద ,లూకాస్ ,దేవి రెడ్డి ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,వి నాగలక్ష్మి ,పి పుష్ప ఉష శిరీష జయ వినోద గీతారెడ్డి పుష్పావతి ఇంకా ఝాన్సీ అజిత వరలక్ష్మి బాలమణి సుశీల ఆదిలక్ష్మి స్వాతి స్వప్న పద్మశ్రీ లావణ్య అనిత లూర్దు మేరీ జానకమ్మ దివ్య, పి సుధాకర్ జకీర్ సురేందర్ రెడ్డి నిరంజన్ రావు వి ప్రసాద్ పెద్ద వెంకటరెడ్డి అరవింద్ మీసాల రాములు కేశవరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
12-03-2024 మంగళవారం

రాష్ట్ర స్థాయి హ్యాండ్బాల్ పోటీల్లో సత్తాచాటిన సరస్వతి విద్యార్థి

రామడుగు, నేటిధాత్రి:
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాల గ్రామంలోని సరస్వతి ఇంగ్లిష్ మీడియం విద్యార్థి దైవాల ప్రణీశ్ 45వ రాష్ట్ర స్థాయి హ్యాండ్బాల్ పోటీల్లో ఈనెల 8నుంచి 10వ తేదీ వరకు వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో కరీంనగర్ జట్టు తరపున పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థి ప్రణీశ్, కోచ్ సాయికృష్ణను పాఠశాల కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ అభినందించారు. ఈకార్యక్రమంలో స్కూల్ కోకరస్పాండెంట్ ఉప్పుల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠధామల్లో.. వసతులు శూన్యం

శిథిలమైపోతుంది మానవ దేహం అది దేవుడు నిర్మించిన దేవాలయం.

శాయంపేట, నేటిధాత్రి:
హనుమకొండ జిల్లా శాయంపేట మండలం వైకుంట గ్రామంలో కనీస వసతు లేక అవస్థలు పాలవుతున్నారు మండలంలో గల అన్ని గ్రామాల్లో ఎవరైనా మరణిస్తే మృతదేహం అంతిమ దహన సంస్కారాలు చేయడానికి సరిగ్గా జరగకపోతే ఆవేదనకు గురవుతారు విద్యుత్ సౌకర్యం నీటి వసతులు లేక దహన సంస్కారాల అనంతరం స్నానాలకు దగ్గర్లోని కుంటలకు బావులకు బోరులకు వెళ్లాల్సి వస్తుంది.

అన్ని గ్రామాల్లో ఇదే తంతు..

మండల పరిధిలోని 18 గ్రామాల్లో ఎవరైనా మరణిస్తే మృతదేహానికి అంతిమ సంస్కారాలు చేయడానికి పవిత్ర కార్యంగా జరగకపోతే ఆవేదనకు గురవుతారు ఇబ్బందులుఉండద్దని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి వైకుంఠదామాలను నిర్మించింది అయితే విద్యుత్ నీటి సౌకర్యం వంటి మౌలిక వసతులు కొరవ డంతో ఇబ్బందులు తప్పడం లేదు. అన్ని గ్రామాలకు ఎంతో ప్రతిష్టాత్మకంగా వైకుంఠధా మాలు నిర్మించి వాటిని సద్వినియోగం చేసుకునేలా అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పేరుకే అన్నట్లుగా ఉన్నాయి.

రాత్రి వేళల్లో దహన సంస్కా రాలకు తీవ్ర ఇబ్బందులు..

మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో దహన సంస్కారాలు సరిగ్గా జరగకపోతే ఆవేదనకు గురవుతారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో దహన సంస్కారాలకు దారి పొడవున విద్యుత్ దీపాలు లేక నరకయాతన పడుతున్నారు కావున ఇప్పటికైనా దారి పొడవునా అభివృద్ధి పనులు ఏర్పాటు చేసి ప్రజలకు న్యాయం చేయాలని అధికారులు ప్రజాప్రతినిధులు పని చేయాలని కోరడమైనది.

అధికార పార్టీ నాయకుల హామీలు నీటి మూటలేనా?

- సాగు నీరు కోసం రోడ్డు ఎక్కిన రైతులు....
- ఖమ్మం కు నీటి తరలింపు వల్లే సమస్య అంటూ ఆందోళన.....
- అంబాల-పరకాల రహదారి పై ధర్నా...వంటా వార్పు...

కమలాపూర్ (హన్మకొండ), నేటిధాత్రి:
ఆరు కాలం కష్టించి పండించిన పంటలు చేతికొచ్చే సమయంలో సాగునీరు అందక అన్నదాతల ఆక్రందన అరణ్యరోధకంగా మారనుందా?జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే అవుననిపిస్తుంది.హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం లోని పలు గ్రామాల రైతులకు సాగు నీరు లభించక గత కొద్ది రోజులుగా మంత్రులు, అధికార పార్టీ నాయకుల దృష్టికి తమ సాగు నీటి సమస్యను తీసికెళ్ళి మార్గం చూపి,పొలాలకు నీరు అందించాలని పలు మార్లు వేడుకున్నారు.ఆ సందర్భంగా రైతులకు వారిచ్చిన హామీ నీటి మూటేనని తేలిపోయింది.ఖమ్మం జిల్లాకు నీటిని తరలించడం తమ సమస్య తీవ్రతరం అవుతున్నట్లు గుర్తించిన రైతులు ఆందోళన బాట పట్టారు.పంటలకు నీరు అందక,అధికార పార్టీ హామీ హామీ గానే మిగిలిపోవడం,పంటలు ఎండిపోవడం చూస్తున్న రైతులు,దిక్కుతోచని పరిస్థితుల్లో మండలం లోని గూడూరు, అంబాల,శ్రీ రాములపల్లీ తదితర చివరి అయ కట్టు గ్రామాల రైతులు సోమవారం పరకాల..హన్మకొండ ప్రధాన రహదారి పై అంబాల వద్ద రాస్తా రోకో,ధర్నా,వంటా వార్పు నిర్వహించారు.అధికారులు,ప్రజా ప్రతినిధులు,అధికార పార్టీ నాయకులు తక్షణం స్పందించి,చివరి ఆయకట్టు భూములకు నీరు అందించాలని డిమాండ్ చేస్తున్నారు.లేని పక్షంలో తమ ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నారు.పోలీస్ అధికారుల తో పాటు సంబంధిత అధికారుల హామీతో ధర్నా విరమించారు.

సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే నాయిని

హన్మకొండ, నేటిధాత్రి:
వ డివిజన్ దీన్ దయాళ్ నగర్ లో నేడు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పర్యటించారు, ఈ సంధర్భంగా కాలనీ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులకు ప్రతిపాదనలను మరియు ప్రజా సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలను ఆదేశించారు. డివిజన్ లో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిస్తాత్మకంగా తీసుకున ఆరు గ్యారంటీ స్కీంలో భాగంగా జీరో బిల్ కరంట్ బిల్ ను నాయిని రాజేందర్ రెడ్డి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు నెక్కొండ కల్పనా కిషన్ కుమార్, మానస రాంప్రసాద్, చీకటి శారద ఆనంద్, మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విధ్యాసాగర్, రవి నాయక్, కార్పొరేటర్ గా పోటీచేసిన నాయిని లక్ష్మా రెడ్డి, అభ్యర్థి నలుబోల సతీశ్, తోట పవన్, డాక్టర్ శ్రవణ్ సయ్యద్ అఫ్సర్, వల్లపు ఐలయ్య, బొంత వెంకన్న, ఆలాకుంట శ్రీనివాస్, వల్లపు సాయిలు, వల్లపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు,

రైతన్న కంటనీరు.... ప్రభుత్వమే ఆదుకోవాలి

- పంటపొలాలు, మొక్కజొన్న చేనులు నెర్రలు.
- సాగు నీళ్లు రాక ఆందోళన చెందుతున్న రైతన్నలు

శాయంపేట, నేటిధాత్రి:
హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పంట పొలాల్లోకి సాగునీరు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతన్నలు మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన చెందుతున్నారు నీళ్ల లేక పంట ఎండిపోతున్న ఘటన మండలమంతా రైతులు దాదాపుగా రైతులకు సాగునీరు రాక తల్లడిల్లి పోతున్నారు నీరు లేక సుమారుగా 1000 ఎకరాల పైన ఎండిపోతుంది అధికంగా ఎస్సారెస్పీ 31 ద్వారా నీటి విడుదల చేయాలి కోరిన ఫలితం లేదని రైతులు వాపోతున్నారు కొంతమంది రైతుల బావుల్లో భూగర్భ జలాలు ఎండ తీవ్రత అడుగంటి పోతు న్నాయి తక్షణమే ప్రభుత్వం స్పందించి పంట పొలాలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని రైతులు వాపోతున్నారు.

మమ్ముల్ని ప్రభుత్వమే ఆదుకోవాలి.

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం మైలారం గ్రామానికి చెందిన దూదిపాల సాంబ రెడ్డి భూమిని కౌలుగా సొంటి రెడ్డిజనార్ధన్ రెడ్డి మూడు ఎకరాలు పట్టడం జరిగింది గత ప్రభుత్వం మంచిగా నీరు ఇవ్వడం వల్ల, ఈ ప్రభుత్వం కాల్వలు ఇవ్వకపోవడం వల్ల పెట్టుబడి 60 వేలు పెట్టడం జరిగింది పల్లెబోయిన శంకర్ పల్లెబోయిన సుధాకర్ ఎకరం 10 గుంటలు సాగుదల చేశారు పెట్టుబడి అధికం కావడం వల్ల నీరు రాకపంట ఎండి పోతున్నాయి ప్రభుత్వం స్పందించి వెంటనే ఎస్సారెస్పీ కాలువ ద్వారా ఇవ్వాలని కోరడమైనది.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

2004-2005 పదవ తరగతి బ్యాచ్

శాయంపేట, నేటిధాత్రి:
హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో రవీంద్ర భారతి విద్యా నికేతన్ పాఠశాలలో 2004-2005 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది.ఈ సమ్మేళనంలో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు.ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అధ్యాపకులు కుమారస్వామి మల్లయ్య లక్ష్మీప్రసాద్ సత్యం శ్రీనివాస నిరంజన్ బిక్షపతి నవీన్ లకు శాలువాలతో సన్మానించారు.పూర్వ విద్యార్థులు చైతన్య రమ్య సుజాత శ్రీలత కృష్ణవేణి రమ్యశ్రీ అరుణ సరిత ప్రియా%శీ%క్ శ్రీకాంత్ రాజేష్ ధర్మారెడ్డి మహేష్ రాజేందర్ మధుకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడండి

- కబ్జాలకు గురైతున్న ప్రభుత్వ భూములు
- గోగికార్ శివకుమార్

కాప్రా, నేటిధాత్రి:
కాప్రా డివిజన్ లో క్రాప్రా గ్రామంలో 510 సర్వేనెంబర్ గల 22 గంటల ప్రభుత్వ భూమి లో ఎస్సీ భవనానికి బీసీ భవనానికి ఈ ప్రభుత్వ స్థలం నీ కేటాయించాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సోమవారం ప్రజావాణి లో వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. కాప్రా డివిజన్ కి చెందిన గోగికార్ శివకుమార్, శ్రావణ్ కుమార్,

ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ చారిత్రాత్మక నిర్ణయం

నడి కూడ, నేటిధాత్రి:
ప్రభుత్వ పాఠశాలలకు, కళాశాలకు ఉచిత విద్యుత్ అందిస్తామని నిన్న సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై పి ఆర్ టి యు నడికూడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్ హర్షం వ్యక్తం చేశారు. నిన్న జరిగిన ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలతో సీఎం సమావేశం నిర్వహించడం ఒక మంచి సంప్రదాయమని ఈ సమావేశంలో ఉపాధ్యాయ సమస్యలపై సబ్ కమిటీని ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని అన్నారు. పేద ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్న సీఎం అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు చెందిన పేద విద్యార్థులు చదువుతారు కాబట్టి వారి ఆయా పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తామని ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు గతంలో కరెంటు బిల్లులపై ఎందరో ప్రధానోపాధ్యాయులకు విద్యుత్ శాఖ నుండి మేమో లు కూడా రావడం జరిగిందన్నారు ప్రజా పాలనలో చాలామంది ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, స్కావెంజర్స్ ను ఇవ్వాలని దరఖాస్తులు అధికారులకు చేసినారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి పాఠశాలకు ఉచిత విద్యుత్,స్కావెంజర్ ప్రకటనపై పి ఆర్ టి యు నడికూడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్ హర్షం వ్యక్తం చేస్తూ, రేపు జరగబోయే సబ్ కమిటీలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన డిఎలపై సముచిత నిర్ణయం తీసుకుంటారని అదేవిధంగా పిఆర్సి త్వరలో అమలు చేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

నర్సంపేట పిఎసిఎస్ చైర్మన్ అవిశ్వాస ప్రకటన నిలిపివేత

నర్సంపేట, నేటిధాత్రి :
నర్సంపేట పిఎసిఎస్ చైర్మన్ మొరాల మోహన్ రెడ్డిపై ప్రవేశ పెట్టనున్న అవిశ్వాస తీర్మాన ప్రకటన నిలుపుదలకు హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. చైర్మన్ మోహన్ రెడ్డిపై ఇటీవల సోసైటి డైరెక్టర్ లు అవిశ్వాసానికై డిసిఓకు నోటీసు అందజేశారు. ఈ మేరకు ఈ నెల 12 న అవిశ్వాసానికై సమావేశం నిర్వహిస్తున్నట్లు నోటీసులు జారీ చేశారు. దీనిపై పలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ చైర్మన్ మోహన్ రెడ్డి అవిశ్వాసాన్ని నిలుపుదల చేయాలని కోర్టును ఆశ్రయించారు. అవిశ్వాస ప్రక్రియకు సమావేశం ఏర్పాటుకు అనుమతిస్తునే ఈ నెల 20 వరకు ప్రకటనను నిలుపుదల చేయాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.కాగా ఈ కోర్టు ఉత్తర్వులతో అవిశ్వాసం వ్యక్తం చేసే డైరెక్టర్ లు అయోమయానికి గురవుతున్నారు. ఈ నెల 20 న వెలువడించనున్న కోర్టు తీర్పు ఏదైన ఉండచ్చనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ నెల 15 తేదీ నుంచి 20 లోపు పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉంది. ఈ తరుణంలో అవిశ్వాస ప్రక్రియకు బ్రేక్ పడే అవకాశాలు లేకపోలేదు.

సామాజిక వేత్త బెజ్జంకి ప్రభాకర్ కు సన్మానం

నర్సంపేట, నేటిధాత్రి :
నర్సంపేట పట్టణంలోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్ లో వికాస తరంగణి వారు నిర్వహించిన కార్యక్రమంలో నర్సంపేట పట్టణానికి చెందిన సమాజ సేవకుడు, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ ను బాలల రక్షణ, సంరక్షణ కొరకు నిరంతర సేవలకు గుర్తుగా మదర్స్ ల్యాండ్ పాఠశాల యాజమాన్యం,వికాస తరంగిణి వారు శాలువాతో ఘనంగా సన్మానించారు. బాలల హక్కుల పరిరక్షణ కొరకు, బాలల సమగ్ర అభివృద్ధి కి తన వంతు సేవలు ఈ స్ఫూర్తి తో కొనసాగిస్తానని బెజ్జంకి ప్రభాకర్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదర్స్ ల్యాండ్ హైస్కూల్ కరెస్పాండంట్ రమేష్, వికాస తరంగిణి చీఫ్ కోఆర్డినేటర్ దాస్యం రంగనాథ స్వామి, వికాస తరంగిణి అధ్యక్షులు ఎం.వి. కృష్ణారావు, ఆర్థిక వికాస యతిపతి శ్రీధర్, ఏ.ఎస్.ఆర్. ఫౌండేషన్ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, కళాకారుడు, సోషల్ వర్కర్ మొగిలిచర్ల రాము సేవక్, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మరియు బాలబాలికలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ ములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

చందుర్తి, నేటిధాత్రి:
రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన అనపర్తి శంకరయ్య గత నాలుగు రోజుల క్రితం అనారోగ్య కారణంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోమవారం రోజున శంకరయ్య కుటుంబాన్ని పరామర్శించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, శంకరయ్య కుటుంబంతో తనకున్న పరిచయాన్ని, గుర్తు చేశాడు, తను చనిపోవడం చాలా బాధాకరమని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే తో పాటుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతపంటి రామస్వామి, ఈసరి శ్రీనివాస్, సంటి ప్రసాద్, గొర్రె ఆనందం, ఫోంచెట్టి తిరుపతి, మల్లారపు కిషన్, ఫోంచెట్టి వెంకటేష్, మల్లారపు రాజయ్య, పత్తిపాక శంకర్ తదితరులు శంకరయ్య కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు.

ప్రజావాణికి వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు ఆదేశం...
- పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులపై అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్
- జిల్లాలో ప్రజావాణిలో వివిధ సమస్యలపై పెండింగ్ దరఖాస్తులు 250

కొల్చారం, (మెదక్), నేటిధాత్రి:
జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ అలాగే హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో నిర్వహించిన ప్రజావాణికి ఇప్పటి దాకా ఎన్ని పెండింగ్ ఉన్నాయి వాటికి సరైన కారణాలు తెలుపుతూ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రజావాణికి వచ్చిన వారు మళ్లీ పదే పదే రాకూడదని అర్జతను బట్టి వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సమస్య పూర్వపరాలను వివరించాలన్నారు. అప్పుడే ప్రజావాణి పై ప్రజలకు ఒక నమ్మకం ఏర్పడుతుందని చెప్పారు. ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు ప్రజావాణికి మొత్తం100 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 35 డి ఆర్ డి ఓ-11 ఇతర శాఖలకు సంబంధించి 54 దరఖాస్తులు వచ్చాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రమేష్, రెవిన్యూ అదరపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య, మైన్స్ జయరాజ్, ఏడి అగ్రికల్చర్ గోవింద్, జిఎం ఇండస్ట్రీస్ కృష్ణమూర్తి ఇరిగేషన్ ఇఈ శ్రీనివాస్ యువజన క్రీడల అధికారి నాగరాజు సివిల్ సప్లై అధికారి బ్రహ్మారావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌క్లూసివ్
నేటిధాత్రి
exclusive

క్వారీలోక జనసంచారం లేని కీకారణ్యం

మాయా ప్రపంచపు మైనింగ్ రాజ్యం

చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

హైదరాబాద్,నేటిధాత్రి: మాయా ప్రపంచపు మైనింగ్ రాజ్యం. అవును మైనింగ్ వ్యాపారం అనేది ఒక మాయా లోకమే..అందులోనూ గ్రానైట్ తవ్వకాల ప్రపంచం యమలోకమే.. ఆ క్వారీల పుణ్యమా? కూలికోసం, ఆకలి కోసం, కుటుంబం కోసం, పని కోసం నాలుగు మెతుకుల కోసం ప్రాణాలను కూడా ఫణంగా పెట్టి పనిచేసేవారు కొందరైతే, క్వారీల పక్కన వున్న స్థలాలు తెలిసీ, తెలియక వ్యాపారుల చేతిలో పెట్టి జీవితాలు ఆగం చేసుకొనేవారు కొంత మంది. ఒక్కసారి భూములను చుట్టపక్కల రైతులు వారి చేతుల్లో పెట్టారంటే ఇక అంతే సంగతులు. అయినా మళ్లీ, మళ్లీ రైతులు మోసపోతూనే వున్నారు. ఇక క్వారీ అన్నది ఒక జన సంచారం లేని కీకారణ్యం. అక్కడ ఏం జరుగుతుందో నరమానవుడికి కూడా తెలిసే అవకాశం లేదు. అందులో పనిచేసేవారు తప్ప, ఆ క్వారీలను ఎవరూ తొంగి చూడలేరు. చూసి బతకలేరు. అక్కడికి తెలిసో, తెలియక వెళ్లినా ప్రాణాలతో తిరిగి రాలేరు. పనులు జరుగుతున్న సమయంలో జరిగే ప్రమాదాలు కోకొల్లలు. అందులో మరణించేవారు ఎంతో మంది. కాని అందులో పనిచేసేవారు ఎవరో? ఎవరికీ తెలియదు. వాళ్లు బతికున్నారా? లేరా? అన్నది ఎవరీ తెలియందు. ఒక రకంగా దట్టమైన అడువుల్లోకి ఎవరూ వెళ్లలేరు. మైనింగ్ అంతా కళ్లముందు కనిపించినా, అక్కడికి ఎవరూ చేరుకోలేరు. అక్కడ ప్రాణాలు కోల్పోయే వారెవరో కూడా ప్రపంచానికి తెలియదు. ఇలా ప్రాణాంకమైన, ప్రమాదరకమైన వ్యాపారాలు. అలా కొన్ని వేల కోట్ల రూపాయల వ్యాపారాలు సాగించేవారు ప్రాణాలతో చెలగామాడే జీవితాలు గడిపినా, వారికి జీతాలు అంతంత మాత్రమే. అందేది అత్తెసరు లాభమే. కాని లాభాల్లో వాట అన్నది వుండదు. బోనస్ అనేది ఏమిటో కూడా ఆ కార్మికులకు తెలియదు. వెట్టి చాకిరీ కన్నా అద్వాహ్నం. అంత నరం. కార్మికుల జీవితం.

గ్రానైట్ పేరిట వ్యాపారుల బోజ్యం.

అడ్డూ అదుపు లేని తవ్వకాలు. నిబంధనల ఉల్లంఘనలు. పిఓటి చట్టం తుంగలో తొక్కుతారు. అమాయకులకు లేనపోని ఆశలు చూపిస్తారు. సంతకాలు చేయించుకుంటారు. కొంత కాలం వారిని వారికి బోగాలు చూపిస్తారు. చివరికి నిండా ముంచేస్తారు. వాళ్ల భూములను కూడా ఆక్రమిస్తారు. పేదల జీవితాలతో ఆడుకుంటారు. ఏ పెద్ద నాయకుడు ఆ సామాన్యులకు సాయ పడరు. మద్దతంతా మైనింగ్ వాళ్లకే ఇస్తారు. వారిని మరింత పెద్దోళ్లను చేస్తారు. వారి నుంచి నాయకులు కమీషన్లు తీసుకుంటారు. అవసరాల కోసం వారిని ఏటిఎంలుగా వినియోంచుకుంటారు. వ్యాపారానికి అవసరమైన రైతులను మోసం చేస్తారు. ఎప్పటిప్పుడు లక్షలకు లక్షలు కావాలని పీడించే నాయకులకు సాయపడుతుంటారు. ఇది ఎలా నైతికత అవుతుందో అర్థం కాదు. అయితే చట్ట పరంగా ఏదైనా ఇబ్బందులు ఎదురైతే నాయకులు న్యాయం చేస్తారన్న ఆశలో వారికి ముడుపులు అందిస్తుంటారు. ఇదే సమయంలో అధికారులు కూడా పూర్తి స్థాయిలో మైనింగ్ వ్యాపారులకే సహకరిస్తారు. కింది స్థాయి అధికారుల నుంచి పై స్థాయి దాకా మైనింగ్ వ్యాపారులకే కొమ్ముకాస్తారు. వాళ్లిచ్చే ఆమ్యామ్యాలకు ఆశపడుతుంటారు. సామాన్యులకు చుక్కలు చూపిస్తారు. తమకు అన్యాయం జరిగిందని సామాన్యుడు కనీసం పోలీస్ స్టేషన్ మెట్టు కూడా ఎక్కలేరు. ఆ దరిదాపుల్లోకి కూడా వెళ్లలేరు. అధికారులను న్యాయం చేయమని అడగలేదు.

తహసిల్దార్ స్థాయి నాయకుల ముఖం చూడలేరు.

అంతగా అధికార యంత్రాంగం ప్రజలకు దూరమైంది. సామాన్యులకు న్యాయం మృగ్యమైంది. సమాజంలో మంచితనం అన్నదానికి చోటు లేకుండాపోయింది. దాంతో సాగు చేసుకుందామంటే సరైన ఆదాయం రాక, జీవితాలు గడవక, కనీసం పూట గడిచే దిక్కులేక, ఎంతో కొంత జీవితం బాగుపడుతుందని నమ్మి, వారి ఆశలకు పొంగిపోయి ఒక్కసారి భూములు వ్యాపారుల చేతికిస్తే ఇక అంతే సంగతులు. ఆ భూములు జన్మలో రైతుల చేతుల్లోకి రావు. ఒక వేళ వచ్చినా ఆ భూములు సాగుకు అసలే పనికిరాదు. ఇలా వుంటుంది గ్రానైట్ వ్యాపారులతోటి. నిజానికి మైనింగ్ వ్యాపారులే కాదు, ఇతర ఏ వ్యాపారులైనా సరే అసైండ్ భూములు కొనుగోలు చేయడం తప్పు. కాని చట్టానికి తెలిసే పిఓటి చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. అసైండ్ భూములు ఎట్టి పరిస్థితుల్లో ఇతరుల చేతుల్లోకి వెళ్లకుండా కట్టుదిట్టమైన చట్టాలున్నాయి. అయినా వాటిని ఎవరూ పట్టించుకోరు. కఠినంగా అమలు చేయరు. అయితే పిఓటి లాంటి చట్టాలున్న సంగతి సామాన్యులకు తెలియదు. అంతేందుకు ఉన్నత విద్యావంతులు, సమాజంలో చైతన్యవంతులైన వారికి కూడా ఇలాంటి విషయాల మీద పెద్దగా అవగాహన వుండదంటే అతిశయోక్తి కాదు. ఇదిలా వుంటే మైనింగ్ వ్యాపారుల ఇష్టారాజ్యం పుణ్యమా! అని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎలగందులలో వున్న చెరువు నాశనమైంది. ఒకప్పుడు ఎలగందుల చెరువుకు ఎంతో ప్రత్యేకత వుంది. ప్రకృతి సిద్దంగా ఏర్పాటైన ఓ చిన్న చెరువును కాకతీయ కాలంలో ఎలగందుల రాజ్యానికి అసవరమైన సాగు,తాగు నీటి అవసరాలు తీర్చేంత పెద్ద చెరువు తయారు చేశారు. దాదాపు ఏడు శతాబ్ధాలుగా ఆ చెరువు ఉమ్మడి కరీంనగర్‌లో మంచినీటి సరస్సుగా విరాజిల్లుతూ వుండేది. కాని నేడు ఎలగందుల చెరువు చూస్తే గుండె తరుక్కుపోతుంది. ఓ దశాబ్ధం క్రితం వున్న చెరువు పరిస్థితి ఇప్పుడు లేదు. మైనింగ్ వచ్చే దుమ్మూ, ధూళి ఇతర వ్యర్థాలతో చెరువు నిండిపోయింది.

మంచి నీటి కొలను కాస్త ముందు మురికి కూపంగా మారిపోయింది.

ఇప్పుడు చెరువు ఆనవాలును కూడా కోల్పోయే స్థితికి చేరుకుంటున్నది. కాని పాలకులు ఎవరూ పట్టించుకోకపోవడంలో ఆంతర్యం అందిరికీ తెలిసిందే. పాలనలో భాగస్వాములైన వాళ్లే ఆ వ్యాపారాలలో వున్నప్పుడు వారిని అడ్డుకునేవారు ఎవరు? మైనింగ్‌లను ఆపేసేవారు ఎవరు? గ్రానైట్ తవ్వకాలకు అడ్డుపడేది ఎవరు? మొత్తం పాలక స్థానంలో వున్న నాయకగణమే పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నారు. కొన్ని వందల శతాబ్దాల పాటు ప్రజల దాహార్తిని తీర్చిన చెరువులో చక్క కూడా చేరే పరిస్థితి లేకుండా పోతోంది. జనానికి నీటి కరువు వచ్చింది. అటు రైతులను మోసం, ఇటు పర్యావరణం దెబ్బతీసి, ప్రజల ఆరోగ్యాలను నాశనం చేసి, గ్రానైట్ తవ్వకాలు జరిపి, వ్యాపారుల వేల కోట్లకు అధిపతులౌతున్నారు. జనం ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. గ్రానైట్ మాఫియా ఒక రకంగా చెప్పాలంటే తెలంగాణ రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయి. కరీంనగర్ ప్రజల జీవితాలను ఆగం చేస్తున్నాయి. ఒక రకంగా అక్రమాలకు నిలమైన దునియాగా మారిపోతోంది. ఆరోగ్యం సరిగ్గాలేని, ఆహారం సరిగ్గా అందని దునియా అవుతోంది. ఒక్క గ్రానైట్ తవ్వకం వల్ల ఎన్ని జీవితాలు చిద్రమౌతున్నాయి. ఎంత మంది జీవితాలు వెలుగుతున్నాయి? పిడికెడు మంది వ్యాపారుల వెలుగుల కోసం, లక్షల మంది జీవితాలు బలిచేస్తున్న వ్యాపారాలను ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నారు. ప్రభుత్వానికి ఆదాయం వస్తే చాలనుకుంటున్నారు. అసలు ప్రజల ఆరోగ్యాలు చెడగొట్టడం ఎందుకు? మళ్లీ బాగు చేస్తున్నట్లు ప్రచారం చేసుకొని రాజకీయం చేసుకోవడం ఎందుకు? వ్యాపారం అంటే ఒకప్పుడు న్యాయం ధర్మంగా సాగేవి. ఇప్పుడు అన్యాయం రాజ్యమేలితే గాని వ్యాపారం చేసుకోలేమని తేలిపోయింది.

గ్రానైట్ పేర వ్యాపారుల భోజ్యం. పీవోటి చట్టం తుంగలో తొక్కారు.

- ▸▸గ్రానైట్ తవ్వకంలో అడ్డూ అదుపులేని ఉల్లంఘనలు.
- ▸▸అమాయక పేద రైతులను ముంచుతున్నారు.
- ▸▸తవ్వకాల పుణ్యమా! అని ఎలగందుల చెరువే ఆగం.
- ▸▸కొన్ని శతాబ్దాలుగా మంచినీరం దించే చెరువు ఆనవాలే మాయం.
- ▸▸పర్యావరణ కాలుష్యం... దుమ్ము తో చెరువు పూడిన వైనం.
- ▸▸ౖతును మోసం చేసి, జనాలను అనారోగ్యాలకు గురిచేసి...
- ▸▸రాజ్యమేలుతున్న మాఫియా.
- ▸▸గ్రానైట్ అక్రమాల దునియా.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

రూ. 500 నేరుగా లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ అందించాలి

మంచిర్యాల జిల్లా రైతు సంఘం డిమాండ్

మంచిర్యాల, నేటి ధాత్రి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న గ్యాస్ సిలెండర్ నేరుగా 500 రూపాయలకు లబ్ధిదారులకు అందించాలి. మంచిర్యాల జిల్లా రైతు సంఘం కార్యదర్శి కొండు బానేష్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ హామీని ఉద్దేశించి మాట్లాడుతూ ముందు మొత్తం డబ్బులు చెల్లించి గ్యాస్ సిలెండర్ తీసుకుంటే ఆ తర్వాత లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో పైసలు జమ చేస్తాము అనే విధానాన్ని ఉపసంహరించుకోవాలని బ్యాంకులకు వెళ్లి డబ్బులు తీసుకోవాలన్నా పట్టణం మరియు మండల కేంద్రాలకు వెళ్ళక తప్పదని ప్రభుత్వం ఇచ్చే డబ్బులు ప్రయాణాల ఖర్చులకే అయిపోతాయని ముందు తీసుకోవటం తరువాత ఇవ్వడం కాకుండా మొదటనే 500 రూపాయలు తీసుకొని గ్యాస్ సిలెండర్ ఇస్తే ఏ గందరగోళం లేకుండా ఉంటుందని గతంలో కేంద్ర ప్రభుత్వం కూడా గ్యాస్ సబ్సిడీ డబ్బులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నామని చెప్పి రెండు మూడు నెలలు జమ చేసి ఆ తరువాత జమ చేయడం మానేసిందని మొత్తం డబ్బులు ముందు చెల్లించి గ్యాస్ సిలెండర్ తీసుకోవాలన్న పేదలకు మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా

ఇబ్బందిగా భారంగా ఉంటుందని వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం నేరుగా లబ్ధిదారులకు 500 రూపాయలకు గ్యాస్ సిలెండర్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్, 20 మంది బీఆర్ఎస్ నాయకులు

చిట్యాల, నేటిధాత్రి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం లోని జూకల్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కురుమిళ్ళ కుమార్ స్వామి 20 మంది టిఆర్ఎస్ కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది, వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు టిఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కొమ్ము రవి కుర్మిల ప్రశాంత్

కన్నం కుమార్ మొలుగురి అయిలయ్య, బొట్ల సాంబయ్య, బుస రఘు ,తిరుపతి, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

ఎస్సై దిలీప్

గంగారం/కొత్తగూడ, నేటిధాత్రి: చట్టాలపై అవగాహన లేకపోవడమే నేరచరిత్ర పెరుగుతుంది మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల దొరవారి వేంపల్లి గ్రామం లోని ఎంపీయుపియస్ పాఠశాల విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు సువర్ణపాక కృష్ణ సొంత ఖర్చులతో విద్యార్థులకు ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా కొత్తగూడ పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి పోలీస్. పోలీస్ స్టేషన్. వారి యొక్క విధులుపై అవగాహన కల్పించారు. ఎస్సై దిలీప్ విద్యార్థులతో మాట్లాడుతూ చిన్నప్పటినుండే చట్టాలపై అవగాహన ఉంటే మీరు ఎలాంటి నేరాలకు పాల్పడరని బాగా చదువుకుంటే గొప్ప మేధావులు అవుతారనిరు ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన ముందు ఉండేదే పోలీసు అని మానవత్వానికి మరో రూపమే పోలీస్ చట్టలపై అవగాహన పెంచుకోండి మీరు భావితరాలకు మంచి భవిష్యత్తును అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

రెండు వేరు వేరు రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

కొత్తగూడ/గంగారం, నేటిధాత్రి: ఇద్దరు పరిస్థితి విషమించడంతో నర్సంపేట ఏరియా హాస్పిటల్ తరలింపు మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లో వేరు వేరు ద్విచక్ర వాహన ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు కొత్తపెల్లి బ్రిడ్జి వద్ద గుంతలో టూవీలర్ అదుపుతప్పి ఒకరికి గాయాలు కాగా కిష్టాపురం క్రాస్ రోడ్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు గోపాలపురం గ్రామం చెందిన తురుష కృష్ణ. బత్తలపల్లి గ్రామానికి చెందిన తురుష ప్రకాష్ కొత్తగూడకు వస్తుండగా పని ముగించుకొని గోపాలపురం వెళుతున్న కృష్ణ కిష్టా

పురం సమీపంలోని మూలమలుపు వద్ద టూవీలర్లు ఢీకొన్నాయి వారి పరిస్థితి విషమించడంతో నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు కొత్తపెల్లి బ్రిడ్జి వద్ద ఉన్న గుంతలో టూ వీలర్ పడి అదుపుతప్పడంతో శీను అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి ముగ్గురిని కొత్తగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శాస్త్ర చికిత్స చేసి నర్సంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

బసంత్ నగర్‌లో ఉచిత మెగా కంటి వైద్యశిబిరం

ఓదెల (పెద్దపల్లి జిల్లా), నేటిధాత్రి: ఆలయ ఫౌండేషన్,ఓదెల మండలం ఇంచార్జ్ ఉప్పుల శ్రీనివాస్ ఓదెల మండలం పొత్కపల్లి లోని ఓదెల ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బసంత్ నగర్ లో నిర్మించబడిన కీర్తిశేషులు పరికిపండ్ల సత్యనారాయణ సంస్మరణ శంకరా విజన్ ఉచిత కంటి ఆసుపత్రి నందు ఈనెల 15,16 తేదీలలో పేద ప్రజల సౌకర్యం కోసం ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. హైదరాబాదులోని శంకర విజన్ కంటి ఆసుపత్రి నుండి ప్రముఖ వైద్యులు ఈ మెగా వైద్య శిబిరానికి వస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల నుండి ఎక్కువ సంఖ్యలో కంటి రోగులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నారు. కంటి పరీక్షల అనంతరం అవసరమైన

పేషెంట్లు అందరికీ ఉచితంగా హైదరాబాదులో ఆపరేషన్ కూడా చేయించబడుతుంది. ఈ సమాచారాన్ని మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పుల శ్రీనివాస్ మరియు వీరముష్టి సంపత్ పాల్గొన్నారు.

www.netidhatri.com
నిష్పక్షమైన వార్తల నిజరూపం
నేటిధాత్రి ®
Webportal
You Tube
నేటిధాత్రి

జర్నలిస్టులకు

ఆహ్వానం

నిజాల నిప్పు కణం–

వాస్తవాల దృశ్య రూపం

'నేటిధాత్రి' టీవీలో పనిచేయుటకు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా

అన్ని ప్రాంతాల నుంచి విలేకరులు కావలెను.

జర్నలిజం మీద ఆసక్తి, అనుభవజ్ఞులైన వారు

సంప్రదించగలరు

కట్టా రాఘవేంద్రరావు

సీఈవో–నేటిధాత్రి టీవీ

8297779999, 9908658888

ఆ అధికారి ధైర్య వంతుడు

▸▸రాష్ట్రానికి పునరుజ్జీవం. ▸▸అధికారుల్లో నిజాయితీకి నిలువెత్తు రూపం!

▸▸మైనింగ్ మీద ఆ అధికారి ఉక్కుపాదం.

▸▸ఏ అధికారులు సహకరించకపోయినా క్వారీల సందర్శన.

▸▸అందరూ అలాంటి అధికారులుంటే వ్యవస్థకు జీవం.

▸▸అక్రమార్కుల పాలిట సింహస్వప్నం.

హైదరాబాద్,నేటిధాత్రి:
అధికారుల్లో కొంత మంది అధికారులు వేరయా! వారెంతో గొప్పవారయా.. అని చెప్పుకోవాల్సివస్తే ఓ తహసిల్తార్ గురించి చెప్పుకోవాలి. ఎందుకంటే ఇటీవల వడ్లగింజలో బియ్యపు గింజలాగా ప్రత్యేకంగా, గొప్పగా చెప్పుకునే అధికారులు చాల తక్కువగా వున్నారు. ఒక రకంగా చూస్తే భూతద్దం పెట్టి వెతికినా అక్కడొకరు, అక్కడొకరు మాత్రమే కనిపిస్తుంటారు. నిజం చెప్పాలంటే అలాంటి అధికారులు కొందరైనా వుండడం వల్లనే ఆ వ్యవస్థల మనుగడ ఇంకా వుందనే చెప్పాలి. ఎందుకంటే తెల్లారి లేస్తే ఎక్కడో ఒక చోట అధికారి పట్టుబడ్డాడు అన్న వార్త కామన్ అయ్యింది. కాని ఫలానా అధికారి గొప్పవాడు. ఫలానా అధికారి మంచి వారు. అని ప్రజలు కీర్తిస్తున్నవారు లేరు. ఎక్కడ విన్నా, ఆ అధికారి లంచం అడిగాడు. ఈ అదికారి వేదిస్తున్నాడు. అన్న వార్తలు తప్ప, మంచి వార్తలు ఉద్యోగుల మీద వుంటాయి. అందులో రెవిన్యూ, రిజిస్ట్రేషన్, తర్వాత పోలీసు. ఇవన్నీ ఒకే కోవకు చెందిన ఉద్యోగాలు. అప్పుడప్పుడు వైద్యశాఖలో వినిపిస్తుంటాయి. కాని ఇలాంటి శాఖలో మంచి వైద్యుడంటే దేవుడంటాం. మంచి తహసిల్ధార్ వుంటే ప్రజలకు ఎంతో మేలు చేసే అధికారి అంటాం. అయితే గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల అధికారుల నిజ స్వరూపం ఏమిటో బాగా తెలిసిపోయింది. మరో రకంగా చెప్పాలంటే అధికారుల ఆస్థులు వందల రెట్లు పెరిగాయి. నెల నెల జీతాలు తీసుకునే అధికారుల జీవితాలు ఒక్కసారిగా విలాసవంతమైన, సంపన్న వంతమైనవిగా మారిపోయాయి. ఇటీవల పట్టుబడని హెచ్ఎమ్‌డియే అధికారి బాలకృష్ణ సంగతి తెలిసిందే.

ఒక అధికారి ఇన్ని వందల కోట్లు ఎలా పోగేసుకోగిగాడు. కోట్ల రూపాయాలు ఇంట్లో దాచుకున్నాడు.

కిలోల కొద్ది బంగారం కొనుగోలు చేయడం అంటే వ్యవస్థ ఎక్కడికి వెళ్తుందనేది ఎవరికీ అర్ధం కావడం లేదు. అయితే ఉద్యోగ వ్యవస్థలో మహిళా అధికారులు వుంటే నిజాయితీ పెరిగిపోతుందని అనుకునేవారు. ఇటీవల బైటపడుతున్న సంఘటనల్లో వాళ్లు కూడా వుంటున్నారు. ఇటీవల ఓ పట్టుబడిన ఓ మహిళా అధికారి ఇంట్లో ఆస్థులు, నోట్ల కట్టలు, కిలోలకొద్ది బంగారు ఆభరణాలు...ఎలా సాధ్యమౌతున్నాయి. అంటే ప్రజలు ఏ విధంగా పీల్చుకుతింటున్నారో అర్ధం చేసుకోవచ్చు. ప్రజల ఓపిక నశించిన సందర్భాలు కూడ అనేకం వున్నాయి. ఓ తహసిల్ధార్ పై ఏకంగా బాధితుడు పెట్రోలు పోసి నిప్పంటిచారు. మరో దగ్గర కార్యాలయాలకు తాళాలు వేశారు. మరో చోట ఓ మహిళా బాదితురాలు తన తాళిని కార్యాలయం గుమ్మానికి వెలాడి దీసి నిరసన తెలిపారు. లంచం, లంచం అని వేధిస్తున్న ఓ మత్స్య శాఖకు చెందిన అధికారి మెడలో నోట్ల కట్టల దండ వేసి నిరసన తెలిపారు. ఇలా కొన్ని వేల సంఘటలున్నాయి. మహిళా అధికారిని పెట్రోలు పోసిన సమయంలో మా కార్యాలయంలో లంచం తీసుకోబడదు. అని కొన్ని కార్యాలయాల్లో బోర్డులు తగిలించారు. ఇప్పుడు ఎక్కడైనా వున్నాయా? కనిపిస్తున్నాయా? ఏ అధికారైనా నేను లంచం తీసుకోలేదు. తీసుకోను అని చెబుతున్నాడా? కనీసం పేదల పక్షాన నిలబడుతున్నారా? మెజారిటీ అధికారులు సంతకానికి రేటు కట్టి వసూలు చేస్తున్నారు. అలాంటి వ్యవస్థల్లో ఒక్కడున్నాడు. అని గొప్పగా చెప్పుకోవాల్సిన అధికారి ఒకరున్నారు. ఇలాంటి వాళ్ల గురించి ప్రపంచానికి తెలిస్తే, సమాజంలో వారు పొందుతున్న గైరవం తెలిస్తే మేం కూడా తప్పులు చేయకుండా, అవినీతికి ఆశపడకుండా విధులు నిర్వర్తిస్తామని మారుతారేమో! అని నేటిధాత్రి చిన్ని ఆశ...

ఆయన ఓ తహసిల్ధార్. పేరు రమేష్‌బాబు. నిజానికి నిలువెత్తు రూపం.

నిజాయితీకి నిదర్శనం. పైగా ధైర్యవంతుడు. ఆదర్శప్రాయుడు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండల రెవిన్యూ అధికారి. ఆయన పనిచేసే మండల పరిధిలో ఎక్కడపడితే అక్కడ మైనింగ్ వ్యాపారం విచ్చలవిడిగా జరుగుతోంది. ప్రజల నుంచి పిర్యాధులు విపరీతంగా అందాయి. ఇలాంటి సమయంలో ప్రజలకు మేలు చేయాలనుకున్నాడు. ఆ మండల పరిధిలో జరిగే కొన్ని గ్రానైట్ మైనింగ్ క్వారీలను సందర్శించాలనుకున్నాడు. అక్రమం అనుకున్న వాటికి నోటీసులు ఇచ్చాడు. నిజానికి గ్రానైట్ క్వారీలు అంటే అవి మహాసముద్రం లాంటివి. వాటిని ఈదడం ఎవరి వల్ల కాదు. బైటి వ్యక్తులు క్యారీలను కనీసం తొంగి చూడలేరు. ఆ దరిదాపుల్లోకి కూడా పోలేరు. పోయినా తిరిగి రాలేదు. అలా వుంటుంది ఆ సామ్రాజ్యం. అందులో పనిచేసే కార్మికులే తోక జాడిస్తే మరునాడు పని వుండదు. ఇంకా ఎవరైనా మొండికేస్తే జీవితమే వుండదు? మరి అలాంటిది ఏ సామాన్యుడు ఆ దరిదాపుల్లోకి వెళ్లలేడు. అదికారులు అసలే వెళ్లరు. ఎందుకంటే అక్కడికి వెళ్లముందే సామదాన బేధదండోపాయాలు కూడా చవిచూస్తారు. అయినా భయపడకపోతే తప్ప ఆ మైనింగ్ ప్రాంతాలను ఓ అధికారి చేరుకోలేడు. కాని రమేష్ బాబు చేరుకున్నారు. మైనింగ్ వ్యాపారులు భుజ్జగించారు. వినలేదు. బెదిరించారు. భయపడలేదు. హెచ్చరించారు. లేక్కచేయలేదు. క్వారీలు చూడాల్సిందే అన్నాడు. పై నుంచి ఎంత ఒత్తిడి వచ్చినా డోంట్ కేర్ అన్నాడు. ఇక్కడ కాకపోతే మరో చోట ఉద్యోగం చేసుకుంటాను.

ట్రాన్స్‌ఫర్ కొత్త కాదన్నాడు. ఎక్కడ పోస్టింగ్ చేస్తే అక్కడ నిజాయితీగా వుంటాను.

ధైర్యంగా పనిచేస్తాను. ప్రజలకు మేలైన పనులే చేస్తానని నిర్ణయం తీసుకున్నాడు. గతంలో ఎంతో మంది అధికారులు భయపడిన చోట ధైర్యంగా క్వారీల వద్దకు వెళ్లాడు. కొన్ని గ్రానైట్ కంపనీలకు నోటీసులు జారీ చేశాడు. దాంతో ఆ అదికారిని ప్రజలు ఎంతో గొప్పగా చూస్తున్నారు. నిజం చెప్పాలంటే ఆయనకు అధికారులు ముందు సహకరించినట్లు కనిపించలేదు. కాని తహసిల్ధార్ ధైర్యం చూసి, ఆయన కింది సిబ్బంది కూడా సహకరించారు. ధైర్యంగా క్యారీలను పరిశీలించారు. ధైర్యంగా వాటికి నోటీసులిచ్చారు. లోపాలపై సమగ్ర నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందించాడు. ఇలాంటి అధికారులే మొత్తం ఉద్యోగ వ్యవస్థలో వుంటే అవినీతి అన్న పదమే ఎక్కడా వినిపించదు. ప్రజల సమస్యలు పేరుకుపోవు. పెద్ద చిన్న అనే తేడా సమాజంలో వుండదు. ఒకరిపై మరోకరి పెత్తనాలకు తావుండదు. ప్రజలంతా సమానం..అనే రాజ్యాంగ స్పూర్తి పరిఢమిల్లుతుంది.అంతే కాదు అక్రమలు చేయాలంటే కూడా అందరూ భయ పడతారు. భూముల విషయంలో గాని, మరే విషయంలో గాని ఏ ఒక్క అధికారి మేం తప్పు చేయం. లంచం తీసుకోమని చెబితే, వారిని ఒత్తిడి చేయడం ఎవరి వల్ల కాదు. వారిచేత తప్పులు చేయించడం ఎంత పెద్ద వల్లకూడా కాదు. కాకపోతే వారి బలహీనతలను అక్రమార్కులు సొమ్ము చేసుకుంటారు. అధికారులను అవినీతి పరులను చేస్తున్నారు. నిజానికి ఉద్యోగంలో చేరే ముందు అధికారి లంచాలు తీసుకొని మేడలు మిద్దెలు కట్టాలనుకోడు. సమాజానికి సేవ చేద్దామనే అనుకుంటాడు. కాని ఆ వ్యవస్థను చూసి, చూసి తాను కూడా అలాగే తయారౌతాడు. అవినీతి అధికారిగా ముద్రపడతాడు. అక్రమార్కులకు సహరిస్తుంటారు. అయినా తులసి మొక్కలా అక్కడక్కడ రమేష్ బాబు లాంటి అధికారులు కొందరుంటారు. సమాజం చేత శబాష్ అనిపించుకుంటారు.ప్రజల చేత కీర్తింపబడుతుంటారు. ఆ వ్యవస్థలకే వన్నె తెస్తుంటారు. లంచావతారులు అనే శీర్షికలో లంచం అనేదానిని ఆమడ దూరం పెట్టే అధికారి గురించి వార్తలు రాస్తే,కొంత మందైనా మారుతారన్నదే నేటిధాత్రి ఆశ...సమాజానికి మేలు జరగాలన్నది నేటిధాత్రి కోరిక. సమాజం మారితే అందిరికీ మేలు. ఈ వ్యవస్థలకు జీవం.

మీరు మన నేటిధాత్రిలో
ఈ వార్తను వినడానికి,చదవడానికి
క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అంటూ నినదించిన బీజేపీ నాయకులు

నస్పూర్, (మంచిర్యాల) నేటి ధాత్రి:
మంచిర్యాల జిల్లా లో నేను మోడీ కుటుంబం కార్యక్రమం నస్పూర్ పట్టణంలోని సిసిసి కార్నర్ వద్ద నస్పూర్ పట్టణ బిజెపి అధ్యక్షులు సత్రం రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ నిదానంతో మూడోసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రిని చేయాలని నస్పూర్ పట్టణ ప్రజలను కోరడం జరిగింది. అదేవిధంగా నరేంద్ర మోడీ దేశానికి చేసే సేవను ఆయన చేసే సంక్షేమ కార్యక్రమాలు ఆయుష్మాన్ భారత్,ఆర్టికల్ 370 రద్దు, ముద్ర లోన్లు,ఉచిత రేషన్, ఉజ్వల గ్యాస్ కలెక్షన్లు, సుకన్య సమృద్ధి ప్రజల్లోకి తీసుకుపోయి రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో పెద్దపెల్లి బిజెపి అభ్యర్థిని ఎంపీగా కచ్చితంగా గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పబ్బతినేని కమలాకర్ రావు, కుర్ర చక్రవర్తి, రవణ వేణి శ్రీనివాస్, కొండ వెంకటేష్, ఆకుల నరేందర్, మోతే, కనకయ్య, కోరేపూ మహేందర్,రాచమల్ల సత్యనారాయణ, అంబాల సాగర్,మల్క రాజేశం,కట్కూరి తిరుపతి,రత్నం,చొప్పదండి సతీష్, సుజిత్,కూన రాయమల్లు, కామరాజు, భీమ్ నాయక్, ఎన్. శ్రీనివాస్, బొబ్బల శంకర్, కలవేని సదయ్య, వెంకటేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మేడారంలో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు



మంగపేట, నేటిధాత్రి :
ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం మహా జాతర గత నెల ఫిబ్రవరి 21 నుండి 24వ తేది వరకు జరిగిన సంగతి తెలిసిందే. మేడారం మహా జాతరకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి లక్షలాదిమంది భక్తులు తరలిరాగా జాతర సమయంలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు ఎదురవకుండా రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ , పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ శ్రీమతి అనిత రమచంద్రన్ పర్యవేక్షలో మేడారం జాతర పరిసర ప్రాంతాలలో ముమ్మరంగా పారిశుధ్య పనులను చేపట్టారు. అదే విధంగా జాతర అనంతరం జాతర పరిసర ప్రాంతాలలో జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) (ఎఫ్ఏసీ) నాగపురి స్వరూప పర్యవేక్షణలో పలువురు ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సుమారు రెండు వందల మంది కార్మికులతో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు. గద్దెల ప్రాంగణం, గద్దెల పరిసరాలు, శివరాం సాగర్ చెరువు, ఆర్టీసీ బస్టాండ్, మేడారం, రెడ్డిగూడెం, కన్నెపల్లి, ఊరట్టం, నార్లాపురం, కొత్తూరు, పడిగాపురం, చింతల్ క్రాస్ తదితర గ్రామాల్లో చెత్తాచెదారం తొలగిస్తున్నారు. భక్తులు వదిలివేసిన వ్యర్థాలు, ప్లాస్టిక్‌కవర్లు, ఆహార పదార్థాలను ట్రాక్టర్లలో ఎత్తి డంపింగ్‌యార్డులకు తరలిస్తున్నారు. జాతర పరిసర గ్రామాల్లో దుర్వాసన రాకుండా బ్లీచింగ్‌పౌడర్‌ను చల్లుతున్నారు. గద్దెల వద్ద అపరిశుభ్రంగా ఉన్న ప్రాంగణాన్ని నీటితో కడిగిస్తూ ఈగలు, దోమలు వృద్ధి చెందకుండా పలు రకాల మందులను పిచికారీ చేస్తున్నారు. గద్దెల ప్రాంగణంతో పాటు జాతర పరిసర ప్రాంతాలలో జరుగుతున్న పారిశుధ్య పనులను జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) (ఎఫ్ఏసీ) నాగపురి స్వరూప పర్యవేక్షిస్తూ సిబ్బందికి తగిన సూచనలు ఇస్తూ పారిశుధ్య పనులను చేయిస్తున్నారు.

సీసీపీఎల్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం

నిర్వహణ కమిటీ అధ్యక్షులు చింతల మహేందర్.

చిట్యాల, నేటిధాత్రి :
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో చిట్యాల మండలం కేంద్రంలో నిర్వహించే క్రికెట్ ప్రీమియర్ లీగ్ (సిసిపిఎల్) జిల్లా స్థాయి క్రికెట్ పోటీల రిజిస్ట్రేషన్లు ప్రారంభమైనట్లు సిసిపిఎల్ నిర్వహణ అధ్యక్షుడు చింతల మహేందర్ తెలిపారు ,ఆయన మండల కేంద్రంలో నిర్వాహ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఏప్రిల్ మొదటి వారంలో నిర్వహించే సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ మొదలవుతుందని ఆసక్తి ఉన్న క్రీడాకారులు టోర్నీలో ప్రవేశం కోసం 100 రూపాయల రుసుం చెల్లించి వివరాలను నమోదు చేసుకోవాలని అన్నారు, మార్చి 21న టోర్నమెంట్ ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి, సిసిపిఎల్ అఫీషియల్ లోగో అధికారికంగా ప్రకటిస్తామని, క్రీడాకారులు సహకరించి గతంలో లాగా క్రికెట్ క్రీడలను విజయవంతం చేయాలని అన్నారు, పూర్తి వివరాల కోసం 9182328152 9666098294 నంబర్లలో సంప్రదించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సిసిపిఎల్ నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్‌గా
కున్సోత్ సంతోష్ రామ్ నాయక్

రామకృష్ణాపూర్, నేటిధాత్రి:
రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన కున్సోత్ సంతోష్ రామ్ నాయక్ ను రెండోసారి బీజేవైఎం పట్టణ అధ్యక్షుడిగా నియమిస్తూ పట్టణ అధ్యక్షులు వేముల అశోక్ ,సీనియర్ నాయకులు ఆర్మూళ్ళ పోశం, అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేష్‌లు నియామక పత్రాన్ని అందించినట్లు తెలియజేశారు. బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ గా రెండవసారి సైతం బాధ్యతలు అప్పగించిన పట్టణ అధ్యక్షులు వేముల అశోక్, ఆర్మూళ్ళ పోశం, అక్కల రమేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన కున్సోత్ సంతోష్ రామ్ నాయక్ అన్నారు.

అంబేద్కర్ విగ్రహం దగ్గర
మెట్లు చుట్టూ రైలింగ్ ఏర్పాటు చేయాలి

వనపర్తి, నేటిదాత్రి:
వనపర్తి జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం చుట్టూ రైలింగు స్టీల్ మెట్లు ఏర్పాటు చేయాలని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘము ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో జి టీ శ్యామ్ విశ్వం బాబు గద్వాల ఆంజనేయులు పాల్గొన్నారు . ప్రజా ప్రతినిధులు నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు పాలాభిషేకాలు చేయడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి స్టీల్ మెట్లు ఏర్పాటు చేయించాలని కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో వారు కోరారు

బస్టాండ్ లోని షాపులలో చోరీ....

నగదు గడియారాలు అపహరణ.

రామడుగు, నేటిధాత్రి:
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామ బస్టాండ్ చౌరస్తాలోని గౌరీ డిజిటల్స్ ఫోటో అండ్ వీడియో గ్రాఫ్ దుకాణంలో శనివారం అర్ధరాత్రి దొంగతనం జరిగిందని బాధితుడు షాప్ యజమాని కథనం ప్రకారం గోపాలరావుపేట బస్టాండ్ ప్రధాన కూడలిలో గత రెండేళ్లుగా గ్రామానికి చెందిన మధు అనే యువకుడు ఫోటో స్టూడియో వీడియోగ్రాఫితో పాటు గడియారాల విక్రయం కొనసాగిస్తున్నాడు. ఈక్రమంలో వ్యాపారంలో భాగంగా ఆదివారం ఉదయం దుకాణం తెరిచి లోపలికి వెళ్లి పరిశీలించగా వెనుక తలుపులు తెరిచి ఉండడం చూసి ఒక్కసారిగా అవాక్కయ్యాడు. దీంతో వెంటనే అనుమానం వచ్చి కౌంటర్ పరిశీలించగా అందులోనుండి పదివేల ఐదువందల నగదు, ఇరవై గడియారాలు అపహరించినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో స్థానిక ఎస్సై సురేందర్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. వెనుక నుంచి తాళం పగలగొట్టి లోపల ప్రవేశించిన దొంగలు నగదు గడియారాలు అపరిచినట్లు బాధితుడు తెలిపారు. ఇంతే కాకుండా పక్కనున్న పీపుల్స్ క్లినిక్, మయూరి జనరల్ స్టోర్ తో పాటు పలు దుకాణాలలో చోరీ చేయుటకు తాళాలు పగలగొట్టే ప్రయత్నం చేసినప్పటికీ అవి పగులకపోవడంతో విఫలమైనట్లు తెలుస్తోంది. నాలుగైదు దుకాణాల్లో తాళాలు పగలగొట్టడానికి ప్రయత్నించటప్పడికి పగలకపోవడంతో చేసేదేమి లేక దొంగలు తిరిగి వెళ్లినట్లు తెలుస్తోంది. ఈసంఘటనే కాకుండా గత ఏడాదిలో ఇదే బస్టాండ్ ప్రాంతంలో పక్కాగా పట్టపగలు రెక్కీలు నిర్వహించి అర్ధరాత్రి పూట చోరీలకు పాల్పడిన ఘటనలు జరిగాయి. గోపాలరావుపేట గ్రామంలో పోలీసులు గ్రామస్తుల సహకారంతో నిఘానేత్రాలను అమర్చినప్పటికీ అవి పని చేయకపోవడంతో దొంగలు చోరీల ఘటనలకు ఈజీగా పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో వెంటనే సీసీ కెమెరాలను పునరుద్ధరిస్తే దొంగతనాలను అరికట్టవచ్చని, ఇటీవల వచ్చిన నూతన ఎస్సై సురేందర్ దొంగతనాల ఘటనలపై దృష్టి పెట్టి దొంగతనాల ఘటనలకు అడ్డుకట్ట వేస్తారో లేదో లేదోనని గ్రామస్తులు కోరుతున్నారు.

ఉపాధ్యాయుని మణి రాయల్‌కి సాహితీ కిరణం బిరుదు

స్వర్ణ కంకణంతో పాటు జై భారత్ అవార్డు.

మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:
ఫిలిం భవన్ కరీంనగర్ లో ఆర్యాణీ సకల కళ వేదిక మరియు గౌతమేశ్వరి సాహితి సంస్థ అంతర్జాతీయ ఐఎస్ఓ ధ్రువీకరణ పొందిన సాహితీ సామాజిక సేవ సంస్థ ఆధ్వర్యంలో జాతీయస్థాయి జై భారత్ 2024 అవార్డుల ప్రధానోత్సవం మరియు వెలుగు రేఖలు పుస్తక ఆవిష్కరణ చేశారు. మణి రాయల్ పుస్తక పరిచయం చేశారు. మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన ఉపాధ్యాయుని మణి రాయల్ కి సాహితీ రంగం లో జాతీయ స్థాయిలో జై భారత్ 2024 అవార్డు తో పాటు సాహితీ కిరణం బిరుదు మరియు స్వర్ణకంకణం, మెమొంటో, ప్రశంస పత్రం, కలం, వెలుగు రేఖలు పుస్తకం శాలువా తో ఘనంగా సన్మానించారు. వివిధ రంగాలలో నిష్ణాతులైన కవులను, కళాకారులను, సామాజిక సేవాకర్తలకు ,కళాకారులకు జాతీయ స్థాయి లో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన వారికి జాతీయ స్థాయి లో జై భారత్ 2024 అవార్డు తో పాటు, స్వర్ణకంకణం , ప్రశంస పత్రం, మెమొంటో, కలం మరియు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దూడపాటి శ్రీధర్,డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ , మణి రాయల్ , శ్రీమతి రజిని రుద్రమ క్రాంతి జ్యోతి గ్రూప్స్ చైర్మన్, శ్రీ కొర్ల వేణుగోపాలరావు ప్రముఖ కవి.పిట్టల రవి బాబు ప్రముఖ పర్యావరణ నేత, వి.వి. రెడ్డి మధుర గాయకులు ఖమ్మం పాల్గొన్నారు.

పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్



కొల్చారం,(మెదక్) నేటిధాత్రి:
పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయి పేట తాజామాజీ సర్పంచ్, బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు .పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని అన్నారు. అల్లా రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తు ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తారని అన్నారు. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఎంత సంతోషంగా ఉంటుంది అని మాజీ సర్పంచ్ అన్నారు.సర్పంచ్ మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఆరోగ్య ధాత్రి

మైండ్ డైట్‌తో జీవనశైలి వ్యాధులకు చెక్

న్యూఢిల్లీ,నేటిధాత్రి:

ఆధునిక జీవనశైలితో వ్యాధుల ముప్పు పెరిగిపోతుండటంతో పెద్దసంఖ్యలో ప్రజలు తమ ఆరోగ్య అలవాట్లను (Health Tips) మార్చుకుంటూ కఠిన ఆహార నియమాలు, డైట్ ప్లాన్‌లను అనుసరిస్తున్నారు. కీటో నుంచి డ్యాష్, మైండ్, మెడిటేర్రేనియన్ వంటి ఎన్నో డైట్ ప్లాన్లు అందుబాటులో ఉన్నాయి. ఒక్కొక్కరి ఫిట్‌నెస్ లక్ష్యాలు, ఆరోగ్యపరమైన అంశాల ఆధారంగా ఒక్కో డైట్ ప్లాన్ అనుసరించాల్సి ఉంటుంది. ప్రతి డైట్ ప్లాన్‌కూ ప్రయోజనాలతో పాటు ప్రతికూలతలూ ఉండటంతో పలువరు తరచూ తమ డైట్ ప్లాన్‌లను మార్చుతుంటారు.

ఇక హృద్రోగం నుంచి మధుమేహం, అధిక రక్తపోటు వరకూ పలు వ్యాధులను నివారించడంతో పాటు నియంత్రించే శక్తి కలిగిన డైట్‌గా మైండ్ డైట్ ప్రాచుర్యం పొందుతోంది. మెడిటెర్రేనియన్, డ్యాష్ డైట్లను మేళవిస్తూ కొన్ని మార్పులతో మైండ్ డైట్ ముందుకొచ్చింది. ఈ డైట్ ప్లాన్ ప్రధానంగా మొక్కల ఆధారిత ఆహారంతో డిజైన్ చేయబడింది. ఈ డైట్‌లో జంతు సంబంధ ఆహారాన్ని పరిమితం చేయడం, సంతృప్త కొవ్వులు, అదనపు చక్కెరలతో కూడిన ఆహారానికి దూరంగా ఉండాలి. ఇక మైండ్ డైట్ ప్రధానంగా బరువు తగ్గడంపై కాకుండా గుండె ఆరోగ్యం, మధుమేహం, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంపై ఫోకస్ చేస్తుంది. నిర్ధిష్ట క్యాన్సర్ల నివారణకు మైండ్ డైట్ ఉపకరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మైండ్ డైట్‌లో మనం తీసుకునే ఆహారం మితంగా ఉండటంపై ఫోకస్ పెట్టాల్సి ఉంటుంది. మైండ్ డైట్‌ను అనుసరించడంతో శరీరంలో వాపు ప్రక్రియను నివారించవచ్చు. ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, మినరల్స్, పైటో కెమికల్స్, ఆరోగ్యకర కొవ్వులతో కూడిన ప్లాంట్ బేస్డ్ ఆహారంతో హృద్రోగాల ముప్పు తగ్గుతుంది. కొలెస్ట్రాల్ కూడా తగ్గడంతో పాటు మధుమేహం, ఊబకాయం, రక్తపోటు వంటి సమస్యలు అదుపులోకి వస్తాయి.

అరటి ఆకుల్లో భోజనం చేస్తే శరీరానికి ఎంత మేలంటే..!

న్యూఢిల్లీ ,నేటిధాత్రి:

అరటి ఆకుల్లో భోజనం చేయడం భారతీయుల్లో అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఆధునిక బిజీ లైఫ్‌లో అరిటాకు భోజనాలు అరుదైనా ఇప్పటికీ పల్లెల్లో, పండుగలు, శుభకార్యాల్లో అరటి ఆకుల్లో భోజనం వడ్డించడం చూస్తుంటాం. అరటి ఆకును ప్లేట్‌లా ఉపయోగిస్తూ ఆహార పదార్ధాలను వడ్డించడం దక్షిణాసియా దేశాల్లోనూ సంప్రదాయంగా వస్తోంది. అరటి ఆకులు సహజసిద్ధమైనవే కాకుండా బయోడీగ్రేడబుల్, విస్తృతంగా అందుబాటులో ఉండటం, పర్యావరణహితమైనవి కావడంతో వీటి వాడకం మేలైనదని నిపుణులు చెబుతున్నారు.

అంతేకాకుండా అరటి ఆకులు వాటర్ ప్రూఫ్ కావడంతో వీటిలో భోజనం చేయడం సౌకర్యవంతంగా ఉంటుంది. అరటి ఆకులో భోజనం చేయడం వంటకాల రుచిని, ఫ్లేవర్‌ను పెంచుతుంది. ఇక అరటి ఆకుల్లో భోజనం చేయడం ద్వారా ప్రయోజనాలను పరిశీలిస్తే అరటి ఆకులు సహజమైన డిస్ఇన్ఫెక్టెంట్‌గా చెబుతారు. ఇవి ఆహారంలో ఉన్న హానికారక బ్యాక్టీరియా నశించేలా చేస్తాయి.

అరటి ఆకుల్లో పాలీపెనాల్స్, విటమిన్ ఏ, విటమిన్ సీ వంటి అత్యవసర పోషకాలు శరీరానికి మేలు చేస్తాయి. అరటి ఆకుపై భోజనం వడ్డించగానే ఆకులోఉండే ఈ పోషకాల్లో కొన్ని ఆహారంలోకి చేరతాయి. కొన్ని సింథటిక్ ప్లేట్లతో పోలిస్తే అరటి ఆకులు ఎలాంటి టాక్సిన్స్‌ను, హానికారక కెమికల్స్‌ను ఆహారంలోకి విడుదల చేయవు. అరటి ఆకుల్లో భోజనం చేయడం ద్వారా జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. అరటి ఆకుల్లో ఉండే పాలీపెనాల్స్ డైజెస్టివ్ ఎంజైమ్స్‌ను ప్రేరేపించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరిచి పోషకాలను మెరుగ్గా గ్రహించేలా చేస్తాయి.

పచ్చికొబ్బరి చేసేమేలు తెలుసా..?

పచ్చి కొబ్బరి..! కొంతమంది ఈ పచ్చికొబ్బరిని చాలా ఇష్టంగా తింటారు. అల్పాహారాల్లో వేసుకునే చట్నీగా, తీపి వంటకంగా పచ్చికొబ్బరిని వినియోగిస్తుంటారు. అయితే, కొంతమంది మాత్రం దగ్గు వస్తుందని, బరువు పెరుగుతామని భయంతో ఈ పచ్చి కొబ్బరిని దూరం పెడుతారు. కానీ, నిపుణులు మాత్రం పచ్చి కొబ్బరితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయని చెబుతున్నారు. పచ్చి కొబ్బరిని తరచూ తగిన మోతాదులో తీసుకుంటే చాలా అనారోగ్య సమస్యలు దూరమవుతాయంటున్నారు. పచ్చి కొబ్బరి యాంటీ బయోటిక్ గా పని చేస్తుందని, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మ, జుట్టు సమస్యలను తగ్గించడంలో తోడ్పడుతుందని సూచిస్తున్నారు. మరి పచ్చి కొబ్బరితో ఉండే ఆ లాభాలేమిటో ఒకసారి తెలుసుకుందామా..?

రోగ నిరోధక శక్తి

పచ్చి కొబ్బరిని వీలైనప్పుడల్లా తింటూ ఉంటే శరీంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దాంతో శరీరం వైరస్, బ్యాక్టీరియాలతో సమర్థంగా పోరాడుతుంది. ఇన్‌ఫెక్షన్‌ల బారినపడే ప్రమాదం తప్పుతుంది.

మంచి కొలెస్ట్రాల్

పచ్చి కొబ్బరిని తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దాంతో రక్తంలో ఎలాంటి మలినాలు ఏర్పడవు. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

జీర్ణ శక్తి

పచ్చి కొబ్బరిలో పీచు పదార్థం (ఫైబర్) ఎక్కువగా ఉంటుంది. కాబట్టి తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. దాంతో జీర్ణ సమస్యలు కూడా త్వరగా రావు. అలాగే మలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది.

అదుపులో థైరాయిడ్

చాలా మంది థైరాయిడ్ సమస్యతో బాధ పడుతూంటారు. ఇలాంటి వారికి పచ్చి కొబ్బరి బాగా సాయపడుతుంది. పచ్చి కొబ్బరిలో ఉండే పోషకాలు థైరాయిడ్ ను తగ్గిస్తాయి.

మెదడు ఆరోగ్యం

తరచూ పచ్చి కొబ్బరి తినడం వల్ల మెదడు ఆరోగ్యంగా పని చేస్తుంది. అల్జీమర్స్ లాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

పిల్లల ఎదుగుదలకు

ఎదిగే పిల్లలకు పచ్చి కొబ్బరి చాలా మేలు చేస్తుంది. పచ్చి కొబ్బరిలో వారికి కావాల్సిన పోషకాలు అందుతాయి. దాంతో పిల్లల్లో ఎదుగుదల చక్కగా ఉంటుంది. రక్త హీనత సమస్య తగ్గుతుంది. అలాగే చిన్న వయసులోనే ఎముకలు, కండరాలు గట్టిపడతాయి. కావాల్సిన శక్తి లభిస్తుంది.

చర్మం, కేశాల ఆరోగ్యం

పచ్చి కొబ్బరి తరచూ తినడం వల్ల చర్మం, కేశాలు ఆరోగ్యంగా ఉంటాయి. చర్మం కాంతివంతమవుతుంది. వృద్ధాప్య ఛాయలు దరి చేరకుండా ఉంటాయి. జుట్టు రాలడం ఆగిపోతుంది.

ఉపవాస వేళ ఇలా చేస్తే ఆరోగ్యకరం..!

న్యూఢిల్లీ,నేటిధాత్రి:

రోజు ఉపవాసం ఉండే భక్తులు కొన్ని సూచనలు పాటించాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉపవాసం ద్వారా శరీరం డీటాక్సిఫికేషన్ అవడంతో పాటు బరువు పెరగకుండా చూసుకోవడం, జీవక్రియల వేగం పెరగడం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అయితే ఆరోగ్యపరమైన సమస్యలు దరిచేరకుండా ఉపవాసం చేయడం మేలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. పండుగల సమయంలో ఉపవాస వేళ ఎంపిక చేసుకునే ఆహార పదార్థాల విషయంలో జాగ్రత్త వహించాలి.

ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని ఉపవాస దీక్షకు ముందు ఉపవాసం ముగిసిన తర్వాత తీసుకోవాలి. ఎనర్జీని రోజంతా కొనసాగించేందుకు బాదం, పనీర్, కర్డ్, నట్స్ వంటివి తీసుకోవాలి. బాదంలో ప్రతి 30 గ్రాముల్లో 6 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. ఇవి ట్రాన్స్‌ఫాట్స్ లేకుండా, ఆరోగ్యకర మోనోఅన్‌శాట్యురేటెడ్ కొవ్వులను కలిగిఉంటాయి. బాదం గుండె ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు చర్మం మెరిసేందుకు, మధుమేహ నియంత్రణకు మేలు చేస్తాయి.

ఉపవాసం విరమించే క్రమంలో ముందుగా నీరు తీసుకుని ఆపై తేలికపాటి ఆహారం తీసుకోవాలి. ప్రొటీన్లు, ఫైబర్, ఆరోగ్యకర కొవ్వులతో కూడిన సమతులాహారం తీసుకోవాలి. పండుగ వేళ స్వీట్లు అతిగా తింటే రక్తంలో షుగర్ లెవెల్స్ పెరిగే ముప్పు ఉండటంతో డేట్స్ వంటి సహజమైన స్వీటెనర్స్ తీసుకోవడం మేలు. ఉపవాసం ఉండే సమయంలో శరీ

శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలి. తగినంత నీరు తరచూ తీసుకోవాలి.

హెల్దీ పావ్‌బాజీ ఇలా ట్రై చేయండి..!

న్యూఢిల్లీ ,నేటిధాత్రి:

పావ్‌బాజీ అంటే పిల్లలు, పెద్దలు అందరూ ఇష్టంగా తింటారు. అయితే ఇందులో వెన్న అధికంగా వాడటంతో పోషకాహార విలువల పరంగా దీనికి తక్కువ రేటింగ్ ఇస్తారు. దీన్ని తరచూ తింటే బరువు పెరగడం నుంచి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది.

అలాగని మన ఫేవరెట్ స్ట్రీట్ ఫుడ్‌ను పూర్తిగా పక్కనపెట్టాల్సిన పనిలేదు. ఎప్పుడైనా ఒకసారి పావ్‌బాజీని ఎంజాయ్ చేయవచ్చు. అయితే ఇంట్లోనే పావ్‌బాజీని తయారుచేసుకుని తీసుకుంటే ఎలాంటి సంకోచం లేకుండా ఎంచక్కా తినేయవచ్చు. రుచితో రాజీపడకుండానే పావ్‌బాజీని ఆరోగ్యకరమైన స్నాక్‌గా మనం ప్రిపేర్ చేసుకోవచ్చు.

స్ట్రీట్‌ఫుడ్‌లో పావ్‌బాజీ తయారీలో అధికంగా నెయ్యి, వెన్న వాడుతుంటారు. వీటిలో ఉండే అనారోగ్యకర కొవ్వులు శరీరానికి హాని చేస్తాయి. మైదాతో దీన్ని చేయడం వల్ల కొలెస్ట్రాల్ పెరగడం, బరువు పెరగడం వంటి ఆరోగ్యపరమైన సమస్యలు ఎదురవుతాయి. వీటన్నింటికీ చెక్ పెడుతూ టేస్టీ స్నాక్‌గా పావ్‌బాజీని ఇంట్లోనే ఇలా తయారుచేసుకుంటే ఎలాంటి సమస్యలు ఎదురవకుండా ఫేవరెట్ స్నాక్‌ను ఎంజాయ్ చేయవచ్చు.

వెన్న వాడకాన్ని తగ్గించాలి
అధికంగా కూరగాయల వాడకం
మైదా బదులు గోధుమ పిండితో పావ్స్
ఉప్పు వాడకం తగ్గించాలి
సలాడ్‌తో కలిపి సర్వ్ చేయాలి

ఈ ఆహారంతో ఒత్తైన జుట్టు మీ సొంతం

న్యూఢిల్లీ,నేటిధాత్రి:

ఆరోగ్యకరమైన ఒత్తైన వెంట్రుకలు కావాలని కోరుకోని వారుండరు. కొందరికి సహజంగా ఒత్తైన జుట్టు వస్తే మరికొందరు అందుకోసం చేయని ప్రయత్నం అంటూ ఉండదు. కేశ సంపద పెంచుకునేందుకు చాలామంది కేశ సంరక్షణ ప్రోడక్ట్స్‌పై పెద్దమొత్తంలో ఖర్చు చేస్తుంటారు.

అయితే కృత్రిమ ప్రోడక్ట్స్‌ను వాడటం కంటే సహజ ఉత్పత్తులు, పదార్థాలతో ఒత్తైన జుట్టును సొంతం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. కొన్ని ఆహార పదార్థాలతో మన వెంట్రుకల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చు. గుడ్ల నుంచి తృణధాన్యాలు, పాలకూర వంటి ఎన్నో ఫుడ్స్ కేశ సంరక్షణకు ఉపయోగపడతాయి. ఎగ్స్ ఆరోగ్యకరమైన కేశ సంపదను సమకూరుస్తాయి. ఎగ్స్‌లో ఉండే విటమిన్ ఏ, ఈ, బయోటిన్, ఫోలెట్ ఒత్తైన జుట్టుతో మెరిసేలా చేస్తాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకోవడం, లేదా హెయిర్ మాస్క్‌లా వాటిని అప్లై చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చు. ఒత్తైన కేశాలను పొందాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలాంటే..

ఎగ్స్
నట్స్
పాలకూర
ఉసిరి
డైరీ ప్రోడక్ట్స్

మొక్కల ఆధారిత డైట్‌ను ఇలా సెట్ చేసుకోండి..!

న్యూఢిల్లీ ,నేటిధాత్రి:

ప్లాంట్ బేస్డ్ డైట్ పేరుకు తగ్గట్టే మొక్కల నుంచి సేకరించిన ఆహారం ఆరోగ్యానికి మేలైనదని పలువురు ఈ డైట్‌ను ఫాలో అవుతుంటారు. మాంసం, పౌల్ట్రీ, డైరీ ఉత్పత్తులను పక్కనపెట్టి మొక్కల ఆధారిత ఆహారాన్ని ఎంచుకునే వారు పెరుగుతున్నారు. ఈ తరహా ఆహార నియమాలను అనుసరించేవారు వారానికి తగిన ప్రణాళికతో ముందుకెళితే ఆహార పదార్థాల ఎంపిక సులువవుతుంది.

వీక్లీ మీల్ ప్లాన్ రూపొందించుకుని అందుకు అనుగుణంగా అవసరమైన పదార్థాలు, సామాగ్రిని సిద్ధం చేసుకోవాలి. వారంలో ప్రతి రోజూ బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్‌కు ఏమేం తీసుకోవాలో ఎంపిక చేసుకోవడం మేలు. ఈ క్రమంలో పలు రకాల పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, మొక్కల ఆధారిత ప్రొటీన్లను భాగం చేసుకోవాలి. వారానికి సరిపడా అవసరమైన వస్తువులను కొనుగోలు చేసేందుకు లిస్ట్ తయారుచేసుకోవాలి.

తాజా సరుకులను, తోఫు, లెంటిల్స్, నట్స్ వంటి మొక్కల ఆధారిత ప్రొటీన్‌లను సిద్ధం చేసుకోవాలి. ఇక ప్రాసెస్డ్ ఫుడ్ స్థానంలో పండ్లు, కూరగాయలు, హోల్ గ్రెయిన్స్, నట్స్, సీడ్స్‌ను ఎంపిక చేసుకోవాలి. మీరు తీసుకునే మొక్కల ఆధారిత ఆహారంలో శరీరానికి అవసరమైన ప్రొటీన్, ఐరన్, క్యాల్షియం, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బీ12 వంటి పోషకాలు ఉండేలా చూసుకోవాలి.

లెమన్ వాటర్ ఆరోగ్యానికి మేలు చేసినా పరిమితి మించితే..!

న్యూఢిల్లీ ,నేటిధాత్రి:

రోజూ ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో నిమ్మరసం తీసుకుంటే బరువు తగ్గడం, జీర్ణవ్యవస్థ మెరుగవడడం నుంచి విటమిన్ సీ అందడం వరకూ ఎన్నో ఆరోగ్య ప్రయోజాలు ఉన్నాయని చెబుతుంటారు. అయితే లెమన్ వాటర్‌ను మితంగా తాగుతూ ఆరోగ్య సమస్యలను బ్యాలెన్స్ చేస్తూ ఉండాలని అతిగా తీసుకుంటే ఆరోగ్యానికి అనర్థదాయకమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిమ్మరసం అతిగా తాగితే గ్యాస్, అసిడిటీ సమస్యలు ఉన్నవారికి మరింత ఇబ్బంది ఎదురవుతుంది.

నిమ్మకాయల్లో సిట్రిక్ యాసిడ్ ఉండటంతో ఎక్కువగా తీసుకుంటే అసిడిటీ లెవెల్స్ పెరిగి జీర్ణసమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఇక లెమన్ వాటర్ రుచిగా ఉన్నా పంటి ఆరోగ్యానికి ఇది మంచిది కాదు. రోజూ నిమ్మరసం తీసుకుంటే అందులో ఉండే ఆమ్లాలు పన్నును మరింత సెన్సిటివ్‌గా మార్చుస్తాయి. ఎనామిల్‌ను కాపాడుకునేందుకు నిమ్మరసాన్ని తరచూ తీసుకోకుండా జాగ్రత్తపడాలి. లెమన్ వాటర్ తీసుకుంటే శరీరం డీహైడ్రేషన్‌కు లోనవదని చెబుతుంటారు. ఇది నిజమే అయినా నిమ్మరసం అధికంగా తీసుకుంటే ఇందుకు విరుద్ధమైన ఫలితాలు కనిపిస్తాయి. నిమ్మరసంలో ఉండే డీటాక్సిఫైయింగ్ పదార్థాలతో శరీరంలో కీలక ఎలక్ట్రోలైట్స్ విసర్జించబడి డీహైడ్రేషన్‌కు దారితీస్తుంది. ఇక లెమన్

వాటర్‌లో ఆమ్లాలు ఎక్కువగా ఉండటం వల్ల దీన్ని అధికంగా తీసుకుంటే ఎముకల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. నిమ్మరసాన్ని మితంగా తీసుకుంటే ఈ ఇబ్బందిని అధిగమించవచ్చు. నిమ్మరసం తీసుకుంటే కొందరిలో అల్సర్, హార్ట్‌బర్న్ వంటి ఇబ్బందులు తలెత్తవచ్చు. ఏదైనా లెమన్ వాటర్ పూర్తి ప్రయోజనాలను పొందాలంటే పరిమిత మోతాదులో తీసుకుంటూ సమతూకం పాటించడం మేలని నిపుణులు సూచిస్తున్నారు.

మెగ్నీషియం లోపిస్తే శరీరంలో ఏం జరుగుతుంది..

ఈ లోపానికి చెక్ పెట్టాలంటే..!

న్యూఢిల్లీ,నేటిధాత్రి:

సమతులాహారం లోపిస్తే శరీరం పలు వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు లోనవుతుంది. హైపోమెగ్నీషిమియాగా పేరొందిన మెగ్నీషియం) లోపంతో ప్రపంచవ్యాప్తంగా పెద్దసంఖ్యలో ప్రజలు బాధపడుతున్నారు. కండరాలు, నాడీ వ్యవస్థ పనితీరు, ఎనర్జీ ప్రొడక్షన్, ఎముకల ఆరోగ్యానికి మెగ్నీషియం తగిన మోతాదులో ఉండాలి.

మెగ్నీషియం లోపం తలెత్తితే ఒళ్లు నొప్పులు, తీవ్ర అలసట, బలహీనత, నీరసం, గుండె దడ, వాంతులు, వికారం, కుంగుబాటు, ఆస్టియోపొరోసిస్ వంటి లక్షణాలు వేధిస్తాయి. మెగ్నీషియం లోపాన్ని నివారించేందుకు ఆహారంలో మెగ్నీషియం తీసుకోవాలి. ఇది శరీరంలో ఆమ్లాలను ప్రేరేపించి మెగ్నీషియంను శరీరం సంగ్రహించేలా చేస్తుంది. మెగ్నీషియంతో పాటు క్యాల్షియం సప్లిమెంట్లను తీసుకోవడం నిలిపివేయాలి.

తగినంత నీరు తీసుకుంటే మెగ్నీషియంతో పాటు పోషకాలను శరీరం సంగ్రహిస్తుంది. ఒత్తిడిని తగ్గించుకోవడం, విటమిన్ డీ తగినంత తీసుకోవాలి. సూర్యరశ్మి సోకేలా చూసుకోవడం ద్వారా శరీరం

మెగ్నీషియంను సంగ్రహించుకునేలా చూసుకోవచ్చు. ప్రేవుల ఆరోగ్యం బాగాఉంటే మెగ్నీషియం సహా పోషకాలను శరీరం మెరుగ్గా గ్రహిస్తుంది. ప్రేవు

ఎక్స్‌క్లూసివ్
నేటిధాత్రి
exclusive

నాడు ఉద్యమ ద్రోహులు నేడు ఈటెలపై మాటలు

చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
(మార్క్ విశ్లేషణ)
8297779999, 9908658888

వేలేత్తి చూపడానికి బడుగులే దొరికారా!

- తెలంగాణను కదిలించింది ఈటెల!
- ఉద్యమం కోసం ఆస్థులు కోల్పోయింది ఈటెల.

ఉద్యమ కారులను కడుపులో పెట్టుకున్నది ఈటెల.

- బడుగుల నేత ఈటెల.
- విద్యార్థులకు అండగా నిలిచింది ఈటెల.

ఆరోగ్య శాఖ మంత్రిగా ప్రాణాలను లెక్క చేయకుండా ప్రజలను కాపాడింది ఈటెల.

- భవిష్యత్తు తెలంగాణకు సాక్ష్యాలు.
- తెలంగాణ అంటేనే ఈటెల గుండెకాయ.

ఉద్యమ వాసన లేని వాళ్లు ఈటెలను ప్రశ్నించడమా!

బీజేపీని ప్రశ్నించలేక, ఈటెలను టార్గెట్ చేస్తున్నారు.

ఈటెలవి త్యాగాల పునాదులు. రేవంత్ వి రాజకీయ భవంతులు.

హైదరాబాద్, నేటిధాత్రి:

అధికారంలో వున్నవారికి ఓపిక ఎంతో అవసరం. మాట పొదుపు ఎంతో మేలు. అందుకే మనం ఏం మాట్లాడుతున్నాం? ఎవరి గురించి మాట్లాడుతున్నాం? ఎంత మాట్లాడుతున్నాం? ఎందుకు మాట్లాడుతున్నాం? సందర్భమేమిటి? అవతలి వ్యక్తికి వున్న పేరేమిటి? అన్నది బాగా గుర్తెరిగి మాట్లాడాలి. అందులోనూ ముఖ్యమంత్రి పదవిలో వున్నవారు ఎంత పొదుపైన, ఇంపైన మాటలు మాట్లాడితే ప్రజలు అంత స్వాగతిస్తారు. కోపం వుంది కదా? అని రాజకీయ ప్రత్యర్థులపై మాటల దాడిలో బూతులు మంచివి కాదు. వారిని ఎదుర్కోవడంలో అడ్డదిడ్డమైన మాటలు అసలే మంచివి కాదు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరింత ప్రస్టేషన్లో మాట్లాడుతున్నట్లున్నారు. ఆయన మాటలు కాంగ్రెస్ నేతలకు కూడా నచ్చడం లేదంటున్నారు. అటు కేసిఆర్‌ను, ఇటు కేటిఆర్‌ను, హరీష్‌రావును, చివరకు మహిళ అని కూడా చూడకుండా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఎవరూ ఊహించని వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇది నిజంగా ఆయన రాజకీయ భవిష్యత్తుకు కూడా మంచిది కాదు. ఏదైనా వుంటే సైద్దాంతికంగా మాట్లాడితే బాగుంటుంది. మైకు పట్టుకుంటే రేవంత్‌రెడ్డి ఏం మాట్లాతున్నాడో అర్థం కాకుండా పోతోందని అంటున్నారు. మొన్నామధ్య ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగా సంప్రదాయాలను పాటించారు. అభివృద్ధి పనులకు హాజరయ్యారు. ఇంత వరకు బాగానే వుంది.

దేశంలో వున్న జాతీయ పార్టీలు రెండే. ఒకటి బిజేపి. రెండు కాంగ్రెస్. ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలన్న పట్టుదలతో కాంగ్రెస్ వుంది. దేశమంతా భారత్ జోడో యాత్ర పేరుతో రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారు. ఇప్పటికే దక్షిణాదిన పూర్తి చేసుకున్నారు. ఇప్పుడు ఉత్తరాధిన సాగుతోంది. ఇలాంటి సమయంలో సందుదొరికితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిజేపిని చెడుగుడు ఆడుకోవాలి. కాని భవిష్యత్తులో మాకు సహకారం కావాలి. తెలంగాణ మీద కరుణ వుండాలని సరిగ్గా ఎన్నికల ముందు కేంద్రం ముందు మోకరిల్లడం అంటే అంతర్థామేమిటి? బాగా ఆలోచిస్తే కాంగ్రెస్ వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలోకి రాదన్న సంకేతాలు పరోక్షంగా పంపినట్లు కాదా? ఇలాంటి వ్యాఖ్యలు కాంగ్రెస్‌కు తీరని నష్టం కాదా? ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి మాట్లాడే ప్రతి మాట ఆచి తూచి మాట్లాడాలి. రేవంత్‌రెడ్డి లాంటి నాయకులు మాట్లాడితే ఆయాచితంగా మాట్లాడారని అనుకుంటారా? ఎందుకంటే ఏ నాయకుడైనా సభకు వెళ్లే ముందు ఏం మాట్లాడాలన్నదానిపై ముందే ఒక ఆలోచనతో స్పష్టతతోనే వెళ్తారు. అవే మాట్లాడతారు. ఇక్కడ కూడా రేవంత్ అలా మాట్లాడినట్లే అన్న చర్చ అటు కాంగ్రెస్‌లోనూ, ఇటు ఇతర రాజకీయ పార్టీలలోనూ సాగింది.

ఈ విషయం కాంగ్రెస్‌పార్టీ జాతీయ నాయకత్వం దాకా వెళ్లిందంటున్నారు. దాంతో బిజేపిని విమర్శించి కవర్ చేసుకోవాలన్న ఆలోచనతో ఈటెల రాజేందర్‌ను టార్గెట్ చేసినట్లున్నారన్న చర్చకు దారి తీసింది. రాజేందర్‌పై రేవంత్‌రెడ్డి కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. కార్యకర్తలు పంచు డైలాగ్‌లకు చప్పట్లు కొడుతున్నారు కదా? అని ఏది పడితే అది మాట్లాడితే ఓట్లేసేది ప్రజలు. అందువల్ల . ప్రజల ఆలోచన విదానానికి అనుగుణంగా మాత్రమే నాయకులు మాట్లాడాలి. ఈ మధ్యే రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్న మరికొన్ని మాటలు కూడా అనేక వివాదాలకు దారి తీశాయి. జేబుల్లో కత్తెర్లు పెట్టుకొని తిరుగుతున్నామని సిఎం. రేవంత్‌రెడ్డి అన్నారు. అందుకు కౌంటర్‌గా జేబుల్లో కత్తెర్లు ఎవరు పెట్టుకొని తిరుగారతంటూ ఎదురు ప్రశ్న వేసి హేళన చేశారు. పేగులు మెడలేసుకొని తిరుగుతాం? అనడం వంటివి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తగదు. కార్యకర్తలు మానవబాంబులౌతారు? అనడం దేనికి సంకేతం. శాంతి భద్రతలను కాపాడాల్సిన ముఖ్యమంత్రి అలాంటి వ్యాఖ్యలు పంపడం దేనికి సంకేతమో? చెప్పాలని బిఆర్ఎస్ ప్రశ్నిస్తోంది. అదే సామాన్య ప్రజలో, ప్రతిపక్ష నేతలో మాట్లాడితే ప్రభుత్వం ఊరుకుంటుందా? అని ప్రశ్నిస్తున్నారు. అందుకే రేవంత్‌రెడ్డి లాంటి వారు చాలా జాగ్రత్తగా మాట్లాడాల్సిన అవసరం వుంటుంది. తాజాగా యాదగిరి గుట్టకు వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం పర్యటన కూడా వివాదాస్పమౌతోంది. ప్రతి చోట వివాదాలు మూటగట్టుకుంటూ వెళ్లడం కూడా మంచిది కాదు. ఇక ఈటెల రాజేందర్ లాంటి నాయకుడిపై మాట్లాడేముందు రాజకీయాలు మాట్లాడితే బాగుంటుంది. ఈటెలను ఉద్దేశించి పార్టీపరమైన అంశాలు ప్రస్తావిస్తే ఎంతో హుందాగా వుంటుంది. అంతే కాని పక్కనే పది, పదిహేనేళ్లుగా ఇక్కడే వుంటున్నా, ఏనాడైనా ఈటెల రాజేందర్ వచ్చాడా? ఇప్పుడు ఎందుకు వస్తున్నాడని అనడంలో ఔచిత్యమేమీ లేదు. గతంలో ఈటెల రాజేందర్ చేసిన వ్యాఖ్యలకు ఇప్పుడు పగ తీర్చుకున్నట్లుగా తప్ప, రాజకీయం ఏమీ కనిపించడం లేదు. మంత్రి మల్లారెడ్డి పై కూడా ఇలాంటిదే సాగుతోందన్నది వినిపిస్తున్న మాట. కాని ఈటెల రాజేందర్ విషయంలో కూడా రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సరైనవి కాదు.

ఎందకంటే ఈటెల రాజేందర్ తెలంగాణ ఉద్యమకారుడు. ఆయన ఒక ప్రాంతానికి, ఒక నియోజకవర్గానికి పరిమితమైన నాయకుడు కాదు. అందుకే మనం ఎవరిని తిడుతున్నామన్నది గుర్తెరిగి మాట్లాడాలి. తెలంగాణ ఉద్యమ పర్యంతం ఆయన ఉస్మానియా యూనివర్సిటీలో కూడా గడిపిన నాయకుడు. అక్కడే చదువుకున్న విద్యార్థి. సమాజాన్ని అక్కడే చదువుకున్నాడు. సమాజ చైతన్యం కోసం అక్కడి నుంచే ఉద్యమ ప్రస్థానం మొదలుపెట్టాడు. తెలంగాణ ఉద్యమంలో తన పోరాట పటిమ ఎంతదో చూపించాడు. తెలంగాణ అంతా ఏకం చేయడంలో ఈటెల రాజేందర్ పాత్రను ఎవరూ తక్కువ చేయలేరు. ఎందుకంటే ఈటెల రాజేందర్‌ది త్యాగాల చరిత్ర. ఆ మాట ఇప్పటి తరానికి అర్థం కాకపోవచ్చు..తెలంగాణ ఉద్యమంలో లేని వారికి తెలియకపోవచ్చు. ఆయనంటే నచ్చని వారికి గిట్టకపోవచ్చు. కాని ఎన్ని తరాలైనా తెలంగాణ సమాజం ఈటెలను గుర్తుంచుకుంటుంది. గుండెల్లో పెట్టుకుంటుంది. ఎందుకంటే ఉమ్మడి రాష్ట్రంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు పనిచేసినా, తెలంగాణ ఉద్యమాకారులకే చరత్రలో చోటు దక్కింది. ఆ విషయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలుసుకోవాలి. చిన్న వయసులో ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వచ్చింది. అదృష్టం రేవంత్‌రెడ్డిని వరించింది. రాదనుకున్న తెలంగాణ వచ్చింది. వచ్చిన తెలంగాణలో రెండో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అయ్యారు. తెలంగాణ ఉద్యమమే లేకపోతే, ఈటెల రాజేందర్ లాంటి వాళ్లే ఉద్యమం చేయకపోతే, తెలంగాణ వచ్చేదా? ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశంలో వుంటే రేవంత్‌రెడ్డి ఈ జన్మలో ముఖ్యమంత్రి అయ్యేవారా?

తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి లోకానికి అండగా నిలిచింది ఈటెల రాజేందర్. తెగించి కొట్లాడిన ఎంతో మంది విద్యార్థులను కడుపులో పెట్టుకొని చూసుకున్న నాయకుడు ఈటెల రాజేందర్. వాళ్ల జీవితాలను కాపాడింది రాజేందర్. ఈటెల రాజేందర్ లాంటి వారు కాపాడకపోతే ఎంతో మంది ఉద్యమకారులు ఆనాడు పోలీసుల చేతుల్లో నరకం అనుభవించేవారు. ఎక్కడ ఉద్యమ కారులను పోలీసులు పట్టుకెళ్లినా, ఉద్యమ కారులకు ఏ నష్టం జరక్కుండా అర్ధరాత్రి అపరాత్రి అని చూడకుండా, అవసరమైతే ఆదిలాబాద్ ప్రాంతానికైన వెళ్లి వారిని రక్షించుకున్న చరిత్ర ఈటెలది. అలాంటి ఈటెల రాజేందర్ మేడ్చల్ ప్రజలను ఓట్లు అడడగం తప్పని అనడం నైతికం కాదు. ఈటెల రాజేందర్ బిజేపిలో వున్నంత మాత్రాన ఆయన చీదరించుకోవాల్సిన వ్యక్తి కాదు. ఆయన వ్యక్తిత్వాన్ని అలా కించపర్చకూడదు. రాజకీయంగా విమర్శలు చేయండి. ఈటెల రాజేందర్ నాయకుడుగా వున్న పార్టీపై విమర్శలు చేయండి. తెలంగాణ సమాజం కూడా ఎలాంటి అభ్యంతరం చెప్పదు. ఉద్యమ కాలంలో ఎలాగైతే త్యాగాలు చేశారో..ఆరోగ్య శాఖ మంత్రిగా ఈటెల రాజేందర్ ప్రాణాలకు తెగించి పనిచేశారు. కరోనా కాలంలో ఆయన చేసిన సేవలు తెలంగాణ సమాజం మర్చిపోలేదు. అలాంటి నాయకుడిని ఎవరు తప్పు పట్టినా, ఆయనను చిన్నగా చేసి మాట్లాడినంత మాత్రాన అవతలి వారి గౌరవం పెరగదు. ఇది ఎవరైనా తెలుసుకోవాల్సిన విషయం.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను
వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని
స్కాన్ చేయ్యండి

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999